ప్రజాశక్తి

శనివారం 8 ఫిబ్రవరి 2025 | 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా

ఇసుకపై అంతర్రాష్ట్ర సరిహద్దుల్లో నిఘా

- చెక్‌పోస్టుల్లో మరిన్ని సిసి కెమెరాలు
- జాయింట్ టాస్క్‌ఫోర్స్ బృందం ఏర్పాటు
- జిల్లాస్థాయి కమిటీలో కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ వెల్లడి

ప్రజాశక్తి - విజయవాడ : జిల్లాలో ఇసుక తవ్వకాలు, స్టాక్ పాయింట్ల ద్వారా సరఫరా ప్రక్రియలు సజావుగా జరిగేలా అంతర్రాష్ట్ర సరిహద్దుల్లో నిఘా పెంచాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన జిల్లాస్థాయి ఇసుక కమిటీ (డీఎల్ఎస్ఏ) సమావేశం జరిగింది. ప్రస్తుతం జిల్లాల్లోని రీచ్‌ల్లో తవ్వకాలకు అందుబాటులో ఉన్న ఇసుక, ఇప్పటి వరకు సరఫరా చేసిన ఇసుక, భవిష్యత్ కార్యకలాపాలు తదితరాలపై సమావేశంలో చర్చించారు. జిల్లాలోని 15 రీచ్‌ల్లో 11,06,400 మెట్రిక్ టన్నుల ఇసుక తవ్వకాలకు సిద్ధంగా ఉందని మైన్స్ అండ్ జియాలజీ అధికారులు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ జిల్లాలో పర్యావరణ, ఇతర అనుమతుల ఆధారంగా తవ్వకాలు జరిగేలా, సరఫరాలో ఆటంకం లేకుండా చూడాలన్నారు. ఎక్కడా ఎలాంటి ఉల్లంఘనలకు ఆస్కారం లేకుండా అత్యంత పకడ్బందీగా ఇసుక విధానం అమలుకు ఇకపైనా చర్యలు తీసుకోవాలన్నారు. చెక్‌పోస్టుల్లో సీసీ టీవీల సంఖ్యను పెంచాలని.. రెవెన్యూ, పోలీస్, మైన్స్ అండ్ జియాలజీ తదితర శాఖల అధికారులతో జాయింట్ టాస్క్‌ఫోర్స్ బందాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. లోడింగ్ విషయంలో పరిమితి మించకుండా చూడాలని ఆదేశించారు. స్టాక్ పాయింట్ల వద్ద కార్యకలాపాలు పగటి సమయంలో మాత్రమే జరిగేలా చూడాలని.. ఎట్టిపరిస్థితుల్లోనూ రాత్రిపూట జరక్కూడదన్నారు. ఇసుక తవ్వకాలు, సరఫరా వ్యవస్థలపై ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూడాలని కలెక్టర్ లక్ష్మీశ స్పష్టం చేశారు. సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ శుభం నోఖ్వాల్, మైన్స్ అండ్ జియాలజీ డిప్యూటీ డైరెక్టర్ ఎ.శ్రీనివాస్, ఏడీ వీరాస్వామి, నందిగామ ఆర్‌డీవో కె.బాలకష్ణ, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ కేఎం మహేశ్వరరాజు, భూగర్భజలాల డీడీ నాగరాజా, పర్యావరణ ఇంజనీర్ పి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ

కృష్ణ కుమారి ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ మున్సిపల్ ఛైర్‌పర్సన్‌గా మండవ కృష్ణ కుమారి శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. ముందుగా ఛైర్‌పర్సన్ మండవ కష్ణకుమారితోపాటు స్థానిక ఎంఎల్ఎ, ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య, టిడిపి కౌన్సిలర్లు, కూటమి నాయకులు నందిగామలోని కాకానీనగర్ కార్యాలయం నుండి మున్సిపల్ కార్యాలయం వదరకు ర్యాలీగా ఇచ్చారు. అనంతరం కమిషనర్ రమణబాబు పర్యవేక్షణలో

(మిగతా 2లో)



మున్సిపల్ ఛైర్‌పర్సన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన మండవ కృష్ణ కుమారిని అభినందిస్తున్న ఎంఎల్ఎ సౌమ్య

రైతు రుణాలపై కేంద్రం మెలిక

- భూమిని తనఖా పెట్టాలని షరతు
- రిజిస్ట్రేషన్ ఫీజు రూపంలో రైతులపై అదనపు భారం
- రుణ పరిమితి రూ.5 లక్షలకు పెంపుతో దక్కని ఊరట



ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

ఒకపక్క పంటలకు కనీస మద్దతు ధరలు లభించకపోవడం, మరోపక్క సాగు ఖర్చులు రోజురోజుకూ పెరిగిపోతుండడంతో వ్యవసాయ రంగం సంక్షోభంలో కూరుకుపోతోంది. ఈనేపథ్యంలో పెరిగిన ఖర్చులకు అనుగుణంగా పంటల సాగుకు పెట్టుబడి సమకూర్చుకోవడమే రైతులకు పెద్ద సమస్యగా మారింది. ఇటువంటి పరిస్థితుల్లో అంతో ఇంతో తక్కువ వడ్డీకి కిసాన్ క్రెడిట్ కార్డుల (కెసిసి) ద్వారా ఇస్తున్న రుణ పరిమితిని పెంచుతున్నామని కేంద్రం బడ్జెట్లో చెప్పి రైతులను ఊరడించింది. అయితే ఇందుకుగాను కేంద్రం విధించిన అలవిగాని షరతుతో రైతులు అవాక్కవుతున్నారు. ఇప్పటి వరకు భూమి విస్తీర్ణాన్ని అనుసరించి క్రెడిట్ రికార్డును పరిశీలించి రూ.3 లక్షల వరకు షూరిటీ లేకుండానే రైతులకు బ్యాంకుల్లో పంట రుణాలు మంజూరు చేస్తున్నారు. తాజాగా బడ్జెట్ ప్రవేశపెట్టే సందర్భంలో రుణ పరిమితిని రూ.5 లక్షలకు పెంచినట్లు చూపిన కేంద్రం... ఆ మొత్తం రుణంగా తీసుకోవాలంటే మాత్రం రైతులు తమ వ్యవసాయ భూమిని తనఖా పెట్టాలని షరతు విధించింది. ఈ నేపథ్యంలో కేంద్రం... మాటల్లో రైతులపై ప్రేమ చూపుతూ, ఆచరణలో మాత్రం వారిని వెన్నుపోటు పొడుస్తోందనే విమర్శలు వినవస్తున్నాయి.

కృష్ణాజిల్లాలో వరి, మొక్కజొన్న, జొన్న, పసుపు, అరటి, కంద, తమలపాకులు, మామిడి, కూరగాయలు, పూల తోటలు, అపరాలు తదితర పంటలను 4.50 లక్షల ఎకరాల్లో సాగు చేస్తున్నారు. వరికి ఎకరాకు రూ.40 వేలు, మొక్కజొన్నకు రూ.30 వేలు, పసుపుకు రూ.లక్ష, అరటికి రూ.80 వేలు, తమలపాకుకు రూ.2 లక్షలు, కూరగాయలకు రూ.40 వేలు, మామిడి, పూలతోటలకు రూ.30 వేల వరకు పెట్టుబడి ఖర్చులు అవసరమవుతాయి. ప్రయివేటు వ్యాపారుల వద్ద వడ్డీలు ఎక్కువగా ఉండటంతో లక్షలాది మంది రైతులు బ్యాంకుల నుండి రుణాలు తీసుకుంటారు. వీరిలో 99,249 మంది రైతులు కెసిసి ద్వారా రుణాలను తీసుకుంటున్నారు. పంట రకం, భూమి విస్తీర్ణం ఆధారంగా పంట రుణాలను అత్యధికంగా రూ.3 లక్షల వరకు ఎటువంటి షూరిటీ లేకుండానే రైతు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు ఆధారంగా బ్యాంకులు అత్యధికంగా రూ.3 లక్షల వరకు రుణాలు మంజూరు చేస్తున్నాయి. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు జిల్లాలోని బ్యాంకులు రూ.1156 కోట్ల మేర రుణాలను మంజూరు చేశాయి. లక్ష రూపాయలకు ఏడాదికి రూ.7 వేల చొప్పున మూడు లక్షలకు రూ.21 వేల వరకు రైతులు వడ్డీ చెల్లిస్తున్నారు. సకాలంలో వడ్డీ చెల్లించిన రైతుల ఖాతాల్లో తిరిగి రూ.12 వేలు జమవుతున్నాయి. కేవలం రూ.11 వేలు మాత్రమే వడ్డీగా చెల్లిస్తున్నారు. కానీ రైతులకు అంతో ఇంతో ఊరట ఇస్తున్న బ్యాంకు రుణ పరిమితిని పెంచామని కేంద్రం చెబుతూనే దానికి షరతులు పెట్టడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ భూమి మార్టిగేజ్ చేయడానికి రిజిస్ట్రేషన్ ఫీజులు అదనపు భారం అవుతుందని చెబుతున్నారు.

వ్యవసాయ భూమిని మార్టిగేజ్ చేయాలి

రవీంద్రారెడ్డి, లీడ్ బ్యాంక్ మేనేజర్, కృష్ణాజిల్లా

కెసిసి ద్వారా పంటలకు నూటికి 7శాతం వడ్డీకి బ్యాంకులు రుణాలు మంజూరు చేస్తున్నాయి. ఈ కార్డుల ద్వారా ఒక్కో రైతుకు రూ.3 లక్షల వరకు రుణాలను మంజూరు చేస్తున్నాం. సకాలంలో చెల్లించిన రైతుల ఖాతాల్లో వడ్డీలో 4 శాతాన్ని ప్రభుత్వం జమ చేస్తుంది. తాజాగా ప్రభుత్వం రుణ పరిమితిని రూ.5 లక్షలకు పెంచింది. అయితే రూ.5 లక్షలు రుణం తీసుకునే రైతులు వ్యవసాయ భూమిని బ్యాంకుకు తనఖా (మార్టిగేజ్) పెట్టాలనే షరతు వర్తిస్తుంది.

రాజధాని అభివృద్ధి పనుల్లో జాప్యం

- ఎంఎల్‌సి ఎన్నికల తర్వాతే టెండర్లు ఖరారు
- ప్రక్రియ కొనసాగింపునకు ఇసి ఓకే

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

ఎంఎల్‌సి ఎన్నికల నేపథ్యంలో రాజధాని అమరావతిలో అభివృద్ధి పనులకు సంబంధించిన టెండర్ల ప్రక్రియను కొనసాగించేందుకు కేంద్ర ఎన్నికల కమిషన్ (ఈసి) అనుమతి ఇచ్చింది. అయితే ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యాక మాత్రమే టెండర్లు ఖరారు చేయాలని ఇసి పేర్కొంది. దీంతో టెండర్ల ప్రక్రియ కొంత జాప్యం అయ్యే అవకాశం ఉందని తెలిసింది. కృష్ణా - గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున సిఆర్‌డిఎ పరిధిలో చేపట్టనున్న పనులు కొనసాగించాలా లేదా అన్న సందేహంపై అధికారులు ఎలక్షన్ కమిషన్ (ఇసి)కి లేఖ రాశారు. ఈ లేఖపై స్పందించిన ఇసి రాజధాని పనులకు ఎలాంటి అభ్యంతరం లేదని జవాబు ఇచ్చారు. టెండర్లు పిలిచేందుకు అనుమతి ఇచ్చారు. అయితే ఈ ప్రక్రియ కొనసాగించేందుకు అనుమతించినా ఖరారును మాత్రం మార్చి 8వ తేదీ తర్వాతే చేయాలని స్పష్టం చేసింది. దీంతో పనులు ప్రారంభించేందుకు మరో నెల రోజుల సమయం పట్టవచ్చని భావిస్తున్నారు. ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు రుణంతో చేపట్టనున్న వివిధ పనులకు సిఆర్‌డిఎ, అమరావతి అభివృద్ధి సంస్థ గత నెలలో టెండర్లు ఆహ్వానించాయి. వీటిలో చాలా వరకు టెండర్ల గడువు ముగిసింది. వీటిని తెరచి ఖరారు చేసే దశలో ఎంఎల్‌సి ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. దీంతో టెండర్లను ఖరారు చేసే ప్రక్రియ తాత్కాలికంగా నిలిచిపోయింది. అమరావతి పరిధిలో వివిధ ప్రాజెక్టులకు సంబంధించి రూ.14,874 కోట్లతో టెండర్ల ప్రక్రియను ప్రారంభించారు. రైతులకు ఇవ్వాల్సిన రిటర్నబుల్ ప్లాట్లకు సంబంధించిన లే అవుట్లలో రహదారులు, తాగునీటి సరఫరా, డ్రైన్లు, విద్యుత్ సదుపాయాలకు సంబంధించిన పనులకు టెండర్లు వివిధ దశల్లో ఉన్నాయి. అలాగే ఎంఎల్ఎ, ఎంఎల్‌సి, సివిల్ సర్వీసు అధికారుల కోసం చేపట్టిన బహుళ అంతస్తుల భవనాల్లో మౌలిక సదుపాయాలకు సంబంధించిన పనులు చేపట్టనున్నారు. అలాగే వివిధ ప్రాంతాల్లో మిగిలిపోయిన వరద నియంత్రణ పనులు, రోడ్లు, వర్షం నీటి మళ్లింపు, డ్రైన్లు, పాదచారులకు రహదారులు, సైకిల్ ట్రాక్‌లు, గ్రీనరీ, వీధి దీపాలు తదితర పనులకు రూ.14,874 కోట్ల అంచనాలతో ప్రతిపాదనలు రూపొందించారు. ఇందుకు సంబంధించి ప్రపంచ బ్యాంకు, ఎడిబి నుంచి త్వరలో తొలి విడత రుణ మొత్తం విడుదలయ్యే అవకాశం ఉంది. ఇందుకుగాను టెండర్లను ఖరారు చేసి పనుల ప్రారంభించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తుండగా, జనవరి 31న ఎంఎల్‌సి ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. దీంతో అధికారుల్లో కొంత అయోమయం నెలకొంది. ఇందుకోసం స్పష్టత కోరుతూ ఎన్నికల కమిషన్‌కు లేఖ రాశారు. ఈ నేపథ్యంలో టెండర్లు ప్రక్రియను కొనసాగించవచ్చని, అయితే ఖరారు మాత్రం కోడ్ ముగిసిన తర్వాతేనని ఎలక్షన్ కమిషన్ స్పష్టం చేసింది. దీంతో రాజధాని అభివృద్ధి పనుల్లో కొంత జాప్యం జరిగే అవకాశం ఉంది.





కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని ధర్నా

ప్రజాశక్తి - విజయవాడ : కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని, రద్దు చేసిన పెన్షన్లు పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ పెన్షన్ సాధన సంక్షేమ కమిటీ ఆధ్వర్యంలో నగరంలోని 50వ డివిజన్ సచివాలయం వద్ద ప్రజలు ఆందోళన నిర్వహించారు. 50 ఏళ్లకే పింఛను ఇస్తామన్న హామీని అమలు చేయాలని, ప్రతి నెలా కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని ఆందోళనకారులు డిమాండ్ చేశారు. సదరం మెడికల్ సర్టిఫికేషన్ నిత్యం నిర్వహించాలని, మరణిస్తున్న కుటుంబాలకు బీమా పథకాలు అమలు చేయాలని కోరారు. వీరి ఆందోళనకు డివిజన్ కార్పొరేటర్, సిపిఎం పశ్చిమ నగర కార్యదర్శి బోయి సత్యబాబు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సత్యబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఎనిమిది నెలలు గడుస్తున్నా కొత్త పెన్షన్లు మంజూరు చేయలేదని విమర్శించారు. రద్దు చేసిన పెన్షన్లను పునరుద్ధరించాలని కోరారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారంగా 50 ఏళ్లు నిండిన వారికి పెన్షన్లు మంజూరు చేయకుండా కాలయాపన చేయడం సరికాదన్నారు. పెన్షన్ సాధన కమిటీ కన్వీనర్ సిహెచ్.దుర్గారావు మాట్లాడుతూ పెన్షన్లు సాధించేవరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ కోటేశ్వరమ్మ, రాజేశ్వరి, శ్యామల. అప్పారావు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ మారుకు అంతిమ వీడ్కోలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ప్రముఖ వైద్యులు, సామాజిక సేవకురాలు డాక్టర్ జి.మారు అంత్యక్రియలు శుక్రవారం జరిగాయి. నగరంలోని కొత్త బస్టాండు సమీపంలో ఉన్న శ్మశాన వాటికలో జరిగాయి. రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన సన్నిహితులు, నాస్తికులు, వైద్య రంగ ప్రముఖులు పెద్దసంఖ్యలో నగరంలోని నాస్తిక కేంద్రానికి వచ్చి మారు భౌతికదేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. గోరా కుటుంబం నాస్తిక ఉద్యమంతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. మారు భర్త హరి సుబ్రహ్మణ్యం, కుమారుడు ఓలాస్ గోరా, డాక్టర్ సమరంలను పరామర్శించారు. సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు అక్కినేని వనజ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చిగురుపాటి బాబురావు, డి.రమాదేవి, ప్రోగ్రెసివ్ ఫోరం కార్యదర్శి చంద్రరావు, సీనియర్ సిటిజన్స్ సంఘం కార్యదర్శి మోతుకూరి వెంకటేశ్వరరావు, నాస్తికులు అరుణకుమార్, ప్రముఖ వైద్యులు డాక్టర్ రమేష్, జన చైతన్య వేదిక అధ్యక్షులు లక్ష్మణ రెడ్డి తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

సైన్స్ ఫెయిర్ విజేతలకు కలెక్టర్ అభినందనలు

ప్రజాశక్తి - విజయవాడ : జిల్లా తరపున దక్షిణ భారత జాతీయస్థాయి సైన్స్ ఫెయిర్‌లో పాల్గొని విజేతలుగా నిలిచిన విద్యార్థులను ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అభినందించారు. గంపలగూడెం మోడల్ స్కూల్ విద్యార్థి సుదక్ష తన ప్రాజెక్టుతో దక్షిణ భారత జాతీయ స్థాయి సైన్స్ ఫెయిర్‌లో పాల్గొని విజేతగా నిలిచింది.



జగ్గయ్యపేట జిల్లా పరిషత్తు బాయ్స్ హైస్కూల్ తరపున పాల్గొన్న ఇద్దరు విద్యార్థులు భార్గవ్, చైతన్య గ్రూపు ప్రాజెక్టుకు దక్షిణ భారత స్థాయిలో అవార్డు వచ్చింది. పుదుచ్చేరిలో జనవరి 20 నుంచి 25 వరకు జరిగిన దక్షిణ భారత జాతీయ స్థాయి సైన్స్ విజ్ఞాన ప్రదర్శనలో రెండు ప్రాజెక్టులు పాల్గొనగా రెండిటికీ అవార్డు రావడం పట్ల జిల్లా కలెక్టర్ ఆనందం వ్యక్తం చేశారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి యూవీ సుబ్బారావు, జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ మైనం హుస్సేన్ పాల్గొన్నారు.

ఎంఎల్ఎ సాయంతో చిన్నారికి గుండె సర్జరీ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : 51వ డివిజన్ పరిధిలో అప్పల స్వామి వీధి కొండ ప్రాంతానికి చెందిన కె తేజస్విని కుమార్తె కులసాల రాజేశ్వరి గుండె సర్జరీకి పశ్చిమ ఎంఎల్ఎ సుజనా చౌదరి ఆర్థిక సాయం అందించారు. 12 నెలల చిన్నారి పుట్టినప్పటినుంచి శ్వాస తీసుకోవటానికి ఇబ్బంది పడుతోంది. ఎంఎల్ఎ సుజనా చౌదరి ఆదేశాలతో డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ కింద రూ.4 లక్షల విలువైన గుండె శస్త్ర చికిత్స చేసేందుకు ఎన్నారై ఆసుపత్రి వైద్యులు ముందుకు వచ్చారు. గుండె సమస్యతో బాధపడుతున్న ఏడాది వయస్సు ఉన్న చిన్నారికి ఎన్నారై హాస్పిటల్ వైద్యులు క్లిష్టమైన శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించారు.

నానో టెక్నాలజీతో ఉజ్వల భవిష్యత్తు



ప్రజాశక్తి - వన్‌టౌన్ : సమాజంలోని ప్రతి రంగాన్ని మరింత విస్తృతం చేసి, ప్రజా ప్రయోజనాలే లక్ష్యంగా పనిచేస్తున్న నానో టెక్నాలజీ రంగానికి మరింత ఉజ్వల భవిష్యత్తు ఉందని ప్రముఖ శాస్త్రవేత్త, సెంటర్ ఫర్ నానో అండ్ సాఫ్ట్ మేటర్ సైన్సెస్, బెంగళూరు డైరెక్టర్ ప్రొఫెసర్ బి.ఎల్.వి. ప్రసాద్ అన్నారు. రాష్ట్ర ఉన్నత విద్యామండలి సహకారంతో కెబిఎన్ కళాశాల ఎలక్ట్రానిక్, భౌతిక, రసాయన శాస్త్ర విభాగాలు సంయుక్తంగా 'ఫంక్షనల్ అండ్ స్మార్ట్ మెటీరియల్స్' అంశంపై ఏర్పాటు చేసిన రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు శుక్రవారం ప్రారంభమైంది. ప్రసాద్ ముఖ్య అతిథిగా మాట్లాడుతూ వ్యవసాయం, వైద్యం, వాతావరణ పరిశోధన, రక్షణ, సమాచార రంగాల్లో నానో టెక్నాలజీ కీలకపాత్ర పోషిస్తోందన్నారు. నానో రంగంలో పరిశోధనలకు ప్రభుత్వ కేటాయింపులు ఇంకా పెరగాలన్నారు. ఐఐటి హైదరాబాదు ప్రొఫెసర్ సి సుబ్రహ్మణ్యం 'మెటల్ ప్లాస్మోనిక్ నానో స్ట్రక్చర్ ఫర్ గ్రీన్ హైడ్రోజన్ ప్రొడక్షన్ బై ఫోటో ఎలక్ట్రో కెమికల్ సెల్స్' అంశంపై, హైదరాబాదుకు చెందిన మహాత్మా గాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ రీసెర్చ్ విభాగాధిపతి డాక్టర్ ఎన్.ఈశ్వర్ ప్రసాద్ రక్షణ రంగంలో ఫంక్షనల్, ఇంజినీరింగ్ మెటీరియల్స్ అంశంపై ప్రసంగించారు. డాక్టర్ లూకాపావిక్ (సీనియర్ రీసెర్చ్ అసోసియేట్, రాడార్ బస్కోవిక్ ఇన్స్టిట్యూట్, కోర్టియా) అంతర్జాలం ద్వారా 'ఎలక్ట్రికల్ ట్రాన్స్పోర్ట్ ఇన్ ఫంక్షనల్ మెటీరియల్ విత్ డిజార్డర్ స్ట్రక్చర్: ఏ కే స్టడీ ఆఫ్ పాస్ పెట్ బేస్డ్ గ్లాసెస్' అనే అంశంపై చర్చించారు. ఈ సందర్భంగా ప్రచురించిన పరిశోధన పత్రాల సంకలాన్ని కళాశాల సెక్రటరీ డాక్టర్ టి శ్రీనివాసు ఆవిష్కరించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి కష్ణవేణి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి నారాయణ రావు, వైస్ ప్రిన్సిపాల్ పి ఎల్ రమేష్, డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు, కన్వీనర్ డాక్టర్ వి. రవికుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ కె. కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

కృష్ణ కుమారి ప్రమాణ స్వీకారం

(మొదటి పేజీ తరువాయి)

ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య మాట్లాడుతూ ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించిన ఓటింగ్ ద్వారా మున్సిపల్ చైర్‌పర్సన్ పదవిని టిడిపి దక్కించుకుందని తెలిపారు. నందిగామను అన్నివిధాలా అభివద్ధి చేసి చూపుతామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో పనులు చేయకుండా దొంగ బిల్లులతో దోపిడీ చేశారని ఆరోపించారు. వాటిపై విచారించి తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ప్రజలకు మౌలిక వసతుల కల్పనే తమ లక్ష్యమన్నారు. చైర్ పర్సన్ మండవ కష్ణకుమారి సారథ్యంలో నందిగామ మున్సిపాలిటీని అభివద్ధి పథంలో నడిపిస్తామన్నారు. చైర్పర్సన్ మండవ కష్ణకుమారి మాట్లాడుతూ పట్టణ ప్రజలు ఎప్పుడైనా తనను నేరుగా కలవచ్చని అన్నారు. పట్టన అభివృద్ధికి సలహాలు సూచనలు అందించాలని కోరారు.

BEFORE THE HON'BLE JUDGE XIV FAMILY COURT AT VIJAYAWADA
F.C.O.P. No. 111/2024

Smt. Vinnakota Jaya Lakshmi ... Petitioner
Vinnakota Sri Lakshman Kumar .... Respondent

Vinnakota Sri Lakshman Kumar, S/o. Rama Krishna, R/o. D.No. 4-109, Main Center, Mallavolu, Mallavolu Panchayathi, Guduru Mandal, Krishna Dist - 521162.

పై నెంబర్ పిటిషన్‌లోని రెస్పాండెంట్ అయిన మీకు, మీ యొక్క హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున పై కోర్టువారు ది.20-03-2025న వాయిదా వేసియున్నారు. కావున మీరు ది.20-3-2025న ఉదయం గం. 10.30 ని.లకు మీరు పై కోర్టు వారి ఎదుట స్వయంగా హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకోవలెను. లేనియెడల పిటిషన్ మీ పరోక్షమున తీర్మానింపబడును.

వాయిదా తేది: 20-03-2025

యం. దుర్గాప్రసాద్, అడ్వకేట్
విజయవాడ. ఫోన్: 9059767277

ప్రకటన

ఇందుమూలముగా నా క్లయింట్ అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మధిర బ్రాంచి** వారు ఇచ్చిన బోగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **నారపోగు వంశీ,** తండ్రి: నారపోగు ఆదామ్, వయస్సు: 28 సం॥, నివాసం: గోసవీడు గ్రామం, గంపలగూడెం మండలం,యన్.టి.ఆర్ జిల్లా వారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు.కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్థిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లయిములు, తనఖాలు, అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న యెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు.తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింట్ బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్థి: ఎన్.టి.ఆర్ జిల్లా, తిరువూరు సబ్ ॥డి॥, వారి ఇలాకా గంపలగూడెం మండలం, గోసవీడు గ్రామపంచాయితీ యిలాక గోసవీడు రెవిన్యూ గ్రామంలో నాకున్నటువంటిన్నీ నా పూర్వార్జితమైనటువంటిన్నీ నేను, నా తండ్రి గారు,నా తోబుట్టువులు కలిసి మాకు గల పూర్వార్జితం బాపతు యావదాస్తులను 1983సం॥నకు పూర్వమే రైత్వారీ పద్ధతిలో ముజువాణీగా పంచుకోగా నా వాటాకు రాబడినటువంటిన్నీ, నా పేరుతో శ్రీయుత గోసవీడు గ్రామపంచాయితీ వారిచే ఇంటిపన్ను పొందుచున్నటువంటిన్నీ తదాది నేటి వరకు నా శాంతియుత అవిచ్ఛిన్నమైన స్వాధీనానుభవ సర్వ సంపూర్ణమైన యాజమాన్యపు హక్కు భుక్తములు కలిగియుండి ఇతరులెవ్వరుకూ ఏ విధమైన తనఖా, క్రయం, హామీ, జప్తు, చార్జి వగైరాల అన్యాక్రాంతములు చేసి యుండలేదనిన్నీ ఈ సెటిల్‌మెంట్ ఆస్తిని బైండు చేయు హామీలు బాకీలుగానీ, ప్రాంసరీ నోటు బాకీలుగానీ, జాయింట్ బాగలబ్ద తగాయిదాలు గానీ, మైనరు, మనోవర్తి, వారసత్వ తగాయిదాలు గానీ, లేవనిన్నీ,నాకు మాత్రమే సర్వహక్కులతో చెందినటువంటి నిర్వివాదమైన,నిష్పేఛీయైన స్థిరాస్తియని, నిన్ను నమ్మించినటువంటి ఆర్‌యస్ నెం.244/15, **డాక్యుమెంట్ నెం.12117/2024,** దాఖలా నాకు హక్కుకలిగి నీకు ప్రతిఫలరహితముగా సంక్రమింపజేస్తున్న 117.77 చ॥గ॥లకు సరియైన 98.45చ॥మీ॥ నివేశన స్థలం సదరు స్థలం నందు గల ఆర్‌సిసి డాబా, రేకుల వసారా, వగైరాలకు హద్దులు : **తూర్పు**:గ్రామపంచాయితీ రోడ్డు,**దక్షిణము**: మొక్కలకత్తి ఇస్రాయేలు గారి ఇల్లు, **పడమర** : నారపోగు ముసిలి గారి ఇల్లు, **ఉత్తరం** :గద్దల మరియమ్మ గారి ఇల్లు

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం, సెల్ :9848022542

నోటీసు
మహారాజశ్రీ అవనిగడ్డ జూనియర్ సివిల్‌జడ్జి కోర్టులో (జూనియర్ డివిజన్)
E.A. 91/2024 O.S. 130/2016

బిట్వీన్ :
బీరంకి అమర్‌బాబు .... పిటీషనర్ / డి.హెచ్‌ఆర్.
అండ్
కందుల శ్రీనివాసరావు (డైడ్) అండ్ అదర్స్ ... రెస్పాండెంట్స్/ జెడిఆర్స్

రెస్పాండెంట్స్ :
R2: కందుల పుష్పకుమారి, భర్త:(లేటు) శ్రీనివాసరావు
R4: కందుల భరత్‌సాయి, తండ్రి:(లేటు) శ్రీనివాసరావు
R5: కందుల శాంభవి, తండ్రి:(లేటు) శ్రీనివాసరావు
R/o లంకపల్లి, చల్లపల్లి మండలం

మీపై అవనిగడ్డ జూనియర్ సివిల్‌జడ్జి కోర్టులో లేటు శ్రీనివాసరావు గారిపై పొందిన డిక్రీ అమలు నిమితంగా మీరు వారికి వారసులు అయినందున పై కోర్టులో పై నెంబరు E.A L.R. పిటీషన్ దాఖలు చేసినాము. సదరు L.R. పిటీషన్‌పై ఎట్టి అభ్యంతరాలు వున్నను ది. 28-2-2025వ తేదీ ఉదయం 10-30 గం.లకు శ్రీ కోర్టువారి ఎదుట హాజరై అభ్యంతరాలు తెలుపగలరు. లేనిచో మీపై E.A గ్రంథములు నడిపించబడును
శ్రీ కోర్టువారి అనుమతితో

అవనిగడ్డ.
ది.7-2-2025

ఇట్లు.
శ్రీ వి.రవీంద్ర,
న్యాయవాది, అవనిగడ్డ.
సెల్: 9000112434.

HON'BLE III COURT OF SMALL CAUSES"BEFORE THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL AT : CHENNAI
M.C.O.P No.863 OF 2024

B.Srinivasan **...Petitioner**
-VERSUS-
1. Mallela Venkata Ramana Reddy
2. M/s.National Insurance co.Ltd.

...Respondents

To,
1.Mallela Venkata Ramana Reddy, S/o.Mallela Subbarayudu Reddy Plot.No.178/179,1st cross lane, 4th Road Jawahar, Auto Nagar, Vijayawada, Urban, Krishna, Andhra Pradesh - 520007.

Please take notice that the above M.C.O.P filed by the Petitioner before the Honorable III (3rd) Court of Small Causes at Chennai has been ordered notice to you returnable by 28/01/2025. Therefore, you are required to appear before the said court on 13/03/2025 at 10:30 A.M failing which the above matter will be decided in your absence.

M/S. G. BABU GANESH
R. KARTHIK
COUNSEL FOR PETITIONE

గౌరవ 4వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ విభాగం) కోర్టు విజయవాడ
ఐ.ఏ.నెం. 634/2023
ఇన్ ఓ.ఎస్.నెం. 601/2022

తుమాటి జోసెఫ్ కుమార్ ... అర్జీదారుడు/ ప్రతివాది
మరియు
చల్లగాలి శ్రీలక్ష్మి ... ప్రతివాది/ వాది

టు,
చల్లగాలి శ్రీ లక్ష్మీ, భర్త. రామారావు, 42 సం.లు, ప్రొప్రయిటర్: మార్వెల్ ఫుడ్స్, డోర్ నెం.59ఎ-8-14, ఫన్ టైమ్స్ క్లబ్ రోడ్డు, టీచర్లు కాలనీ, 4వ లైన్, 9వ వార్డు, విజయవాడ- 520010.

శ్రీ కోర్టు వారు పై తెలిపిన ప్రతివాదిని 27 ఫిబ్రవరి 2025 తేదిన ఉదయం గం.10.30 ని.లకు తప్పని సరిగా కోర్టులో వ్యక్తిగతంగాని న్యాయవాది ద్వారా గాని హాజరై వారి తరుపు సంజాయిషీ దాఖలు చేయవలసినదిగా కోర్టు వారు ఆదేశాలు జారీచేసినారు.

గంగిశెట్టి ఉమాశంకర్
అర్జీదారుని తరపు న్యాయవాది
విజయవాడ

గౌరవ 4వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ విభాగం) కోర్టు విజయవాడ
ఐ.ఏ.నెం. 633/2023
ఇన్ ఓ.ఎస్.నెం. 601/2022

తుమాటి జోసెఫ్ కుమార్ ... వాది
మరియు
చల్లగాలి శ్రీలక్ష్మి ... ప్రతివాది

టు,
చల్లగాలి శ్రీ లక్ష్మీ, భర్త. రామారావు, 42 సం.లు, ప్రొప్రయిటర్: మార్వెల్ ఫుడ్స్, డోర్ నెం.59ఎ-8-14, ఫన్ టైమ్స్ క్లబ్ రోడ్డు, టీచర్లు కాలనీ, 4వ లైన్, 9వ వార్డు, విజయవాడ- 520010.

శ్రీ కోర్టు వారు పై తెలిపిన ప్రతివాదిని 27 ఫిబ్రవరి 2025 తేదిన ఉదయం గం.10.30 ని.లకు తప్పని సరిగా కోర్టులో వ్యక్తిగతంగాని న్యాయవాది ద్వారా గాని హాజరై వారి తరుపు సంజాయిషీ దాఖలు చేయవలసినదిగా కోర్టు వారు ఆదేశాలు జారీచేసినారు.

గంగిశెట్టి ఉమాశంకర్
అర్జీదారుని తరపు న్యాయవాది
విజయవాడ

గ్రామ పంచాయతీ కార్యాలయం-డోకిపర్రు
టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం:7/2025 **తేదీ: 03.02.2025**

కృష్ణాజిల్లా, గుడ్లవల్లేరు మండలం, డోకిపర్రు గ్రామపంచాయతీ పరిధిలో ది.01-04-2025 నుండి 31-3-2026 వరకు కాంట్రాక్టు లేబరు పద్ధతిపై పనులు చేయుటకు సీల్డు టెండర్లు ది. 12-02-2025వ తేదీ ఉదయం 11.00 గం.ల నుండి మధ్యాహ్నం 1.00 గం.ల వరకు టెండరు డిపాజిట్ దాఖలు చేసి ఈ దిగువ తెలిపిన పనులు చేయుటకు సీల్డు టెండర్లు దాఖలు చేయవలెను. సదరు టెండర్లు పంచాయతీ కార్యదర్శి వారిచేగాని లేక వారి అనుమతి పొందిన వారిచేగాని స్వీకరించబడును. అదేరోజు మధ్యాహ్నం 3-00 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో సీల్డు టెండర్లు తెరువబడును.

వ.నెం.	పని వివరము	పనిచేయు కాలము	టెండరు డిపాజిట్	రిమార్కులు
1.	పారిశుధ్య పనులు చేయుటకు 6 గురు ఆడవారు, 6 మగవారిని సప్లయ్ చేయుటకు	1-4-2025 నుండి 31-3-2026 వరకు	రూ.3,000/-	60 సం॥ల వయసు లోపు వారుమాత్రమే
2.	నీటి సరఫరా నిర్వహణకు - ముగ్గురు	1-4-2025 నుండి 31-3-2026 వరకు	రూ.3,000/-	60 సం॥ల వయసు లోపు వారుమాత్రమే
3.	ఎలక్ట్రీషియన్ పనులు-ఒకరు	1-4-2025 నుండి 31-3-2026 వరకు	రూ.3,000/-	60 సం॥ల వయసు లోపు వారుమాత్రమే
4.	ట్రాక్టర్ డ్రైవర్-ఒకరు	1-4-2025 నుండి 31-3-2026 వరకు	రూ.3,000/-	లైసెన్సు పొంది 2సం॥ పూర్తయిన వారికి మాత్రమే

నోట్ : గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. ప్రభుత్వం వారు నిర్దేశించిన ఎస్.ఎం.ఆర్. రేట్లకు తగ్గకుండా టెండరు దాఖలు చేయవలెను. అట్లు దాఖలు చేయని టెండర్లు తిరస్కరించబడును. గ్రామపంచాయతీ వారి ఆమోదం పొందిన పిదప శ్రీ కృష్ణాజిల్లా కలెక్టరు (పంచాయతీ విభాగం) మచిలీపట్నం వారి ఉత్తర్వులు వచ్చిన పిదప ప్రతినెలా 5వ తేదీలోపు కాంట్రాక్టు సిబ్బందికి జీతములు (టెండరుదారునికి) సి.ఎఫ్.ఎం.ఎస్. ద్వారా చెల్లించబడును. టెండర్లు వాయిదా వేయుట, రద్దుపరచుటకు పంచాయతీ కార్యదర్శి వారికి పూర్తి అధికారము కలదు. మిగిలిన విషయములు, షరతులు కార్యాలయం పనివేళల యందు తెలుసుకొనవలెను.

డోకిపర్రు
ది.03-02-2025

సం॥ గంట మస్తాన్‌రావు,
పంచాయతీ కార్యదర్శి
డోకిపర్రు గ్రామపంచాయతీ.


విద్యార్థి ఒంటిపై దెబ్బలు

నాలుగో తరగతి విద్యార్థిని చితకబాదిన టీచరు

ప్రజాశక్తి -నాగాయలంక : మండలం పెద్దగొడపాలెం గ్రామంలోని ఎంపియుపి పాఠశాలలో నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థిని పరిసే రూపేష్‌ను అదే పాఠశాలలో పనిచేస్తున్న టీచరు వాటరు పైపు తీసుకొని విచక్షణరహితంగా కొట్టడంతో తీవ్రంగా గాయపడ్డాడు. టీచరు అడిగిన ప్రశ్నకు రూపేష్ సమాధానం చెప్పకపోవడంతో వాటరు పైపుతో కొట్టడంతో వీపు మొత్తం వాతలు తేలాయి. నాలుగో తరగతి విద్యార్థిపై వాటర్ పైపుతో కొట్టడంపై తల్లిదండ్రులు, బంధువులు, గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఎంఇఒ చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.



వాహనాల తనిఖీ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : ట్రాఫిక్ నిబంధనలను అనుసరించి వాహనాలను నడపడం ద్వారా ప్రమాదా లను నివారించవచ్చని గుడ్లవల్లేరు ఎస్సై ఎన్ వివి సత్యనారాయణ అన్నారు. ప్రధాన సెంటర్లో శుక్రవారం వాహన తనిఖీల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 1వ తేదీ నుండి అమలులోనికి రాబోతున్న కొత్త మోటార్ వాహన చట్టంలోని నిబంధనల ప్రకారం జరిమానాలు, శిక్షణ వల్ల తీవ్రమైన పరిణామాలు ఉంటాయని దానిని గమనించి ప్రతి వాహనదారుడు బాధ్యతగా అన్ని రకాల నిబంధనలను తప్పనిసరిగా పాటించి ప్రమాదాలను నివారించడానికి సహకరించాలని కోరారు. గత 5 రోజులుగా వాహన తనిఖీలలో సరైన రికార్డులు లేని వారిపై 50 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ బాల వెంకటేశ్వర రావు, సిబ్బంది పాల్గొన్నారు.

వీరమ్మ తల్లి తిరునాళ్ల ఏర్పాట్ల పరిశీలన


ఏర్పాట్లపై చర్చిస్తున్న ఎస్‌పి గంగాధరరావు

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఉయ్యూరులో ప్రసిద్ధి గాంచిన వీరమ్మ తల్లి తిరునాళ్ళ శనివారం నుండి ప్రారంభం కానున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ, ఆర్. గంగాధర రావు, శుక్రవారం ఉయ్యూరులోని అమ్మవారి ఆలయాన్ని సందర్శించి, పోలీసు భద్రత, బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. 15 రోజులపాటు జరిగే ఈ తిరునాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులకు ఎస్పీ పలు సూచనలు చేశారు. ట్రాఫిక్ కు, ప్రజాజీవనానికి అంతరాయం లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుని వీలైనన్ని ఎక్కువ బ్యారి గేట్లు ఏర్పాటు చేసి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని సూచించారు. మహిళలు, పిల్లల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ ఎక్కువ సంఖ్యలో మహిళా సిబ్బందిని, శక్తి టీమ్ సభ్యులను నియమించాలని సూచించారు. అనుమా నాస్పద వ్యక్తుల కదలికపై నిఘా ఉంచి వారిని అదుపులోకి తీసుకొని విచారించాలని తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులతో కలిసి సీసీ కెమెరాల ద్వారా పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, పబ్లిక్ అడ్రెస్సింగ్ సిస్టం ద్వారా భక్తులకు తగిన సూచనలు ఇవ్వాలని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలని ప్రజలను కోరారు. ఆలయ కమిటీ అందరూ పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గన్నవరం డిఎస్పి సి.హెచ్. శ్రీనివాస రావు , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వి. శ్రీనివాసరావు , ఉయ్యూరు టౌన్ ఇన్స్పెక్టర్ టీ.వీ.వీ. రామారావు , టౌన్ ఎస్సై పి. విశ్వనాథ్ , ఉయ్యూరు రూరల్ ఎస్సై కె. సురేష్ బాబు , ఆలయ కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.

రోడ్డు భద్రత అందరి బాధ్యత : డిటిఒ


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న డిటిఒ

ప్రజాశక్తి-చల్లపల్లి : రోడ్డు భద్రత అందరి బాధ్యత అని, ప్రమాదాలు నివారించడంలో పెద్దల నుంచి పిల్లల వరకు అందరూ బాధ్యతతో వ్యవహరించాలని కృష్ణాజిల్లా రవాణా శాఖ అధికారి బి.స్వర్ణ శ్రీనివాస్ నాయక్ విద్యార్థులకు సూచించారు. మండల పరిధిలోని లక్ష్మీపురం శివారు రామానగరం చల్లపల్లి పబ్లిక్ పాఠశాలలో రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా ఉన్నత పాఠశాలలో రోడ్డు భద్రతపై విద్యార్థులకు శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ స్కూల్ పిల్లలు బస్సు ఎక్కేటప్పుడు దిగేటప్పుడు అలాగే రోడ్డు దాటేటప్పుడు జాగ్రత్తగా వ్యవహరించాలని హెచ్చరించారు. హెల్మెట్ లేకుండా సీట్ బెల్ట్ పెట్టుకోకుండా డ్రైవింగ్ చేయటం ప్రమాదకరమని అన్నారు. అలాగే రోడ్లపై రోడ్డు పక్కన ఉండే గుర్తులను వాటి అర్థాలను పిల్లలకు వివరించారు. అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఆఫీసర్ సిహెచ్ఎస్ఎన్ మూర్తి, స్కూల్ ప్రిన్సిపాల్ శ్యాం పసాద్ సింగ్, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత


సాయం అందిస్తున్న విక్కుర్తి శ్రీనివాసారావు

ప్రజాశక్తి-మోపిదేవి : నెలలు నిండకుండానే జన్మించిన చిన్నారికి ఆస్పత్రి ఖర్చులకు విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు ఆర్థిక సాయం శుక్రవారం అందించారు. మోపిదేవి కాలనీకి చెందిన పెంద్ర నరసింహ, రూప్సీ దంపతులు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయంలో చిరు ఉద్యోగులుగా పనిచేస్తున్నారు. వీరికి నెలలు నిండకుండానే పాప జన్మించడంతో పలు అనారోగ్య సమస్యలు తలెత్తాయి. దీంతో పాప ఆసుపత్రి ఖర్చులకు విక్కుర్తి శ్రీనివాసరావు 15వేల రూపాయల నగదును పాప తండ్రికి అందించారు. ఫౌండేషన్ సభ్యులు విక్కుర్తి రాంబాబు, పులిగడ్డ చంద్ర, బర్మా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

తల్లి మందలించిందని బాలిక ఆత్మహత్య

ప్రజాశక్తి-ఉంగుటూరు : పాఠశాలకు వెళ్లడం లేదని తల్లి మందలించడంతో మనస్తాపం చెందిన కూతురు ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆత్కూరులో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆత్కూరు కు చెందిన పల్లకట్టు సన్నుతి అను (15) స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్లో పదవ తరగతి చదువు తోంది. ఆరోగ్యం బాగోలేదనే కారణంతో నిత్యం పాఠశాలకు సెలవులు పెడుతోందని తల్లి మందలించడంతో మనస్తాపం చెందిన సన్నుతి ఇంట్లో ఉన్న వెండి వస్తువులు శుభ్రం చేయడానికి తెచ్చి పెట్టుకున్న యాసిడ్ ను తాగింది. కడుపులో తిప్పుతుందని మెలికలు తిరుగుతూ కిందపడిపోవడాన్ని గమనించిన తల్లి వెంటనే గన్నవరం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా మెరుగైన వైద్య నిమిత్తం విజయవాడ ప్రభుత్వాసుపత్రికి పంపగా అక్కడ చికిత్స పొం దుతూ శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందింది. తండ్రి ఫిర్యాదుపై ఆత్కూరు పోలీసులు కేసు నమోదు చేశారు. మృత దేహానికి శవ పరీక్ష నిర్వహించి బంధువులకు అప్పగించారు.

వ్యక్తి అదృశ్యంపై ఫిర్యాదు

ప్రజాశక్తి-కోడూరు : భర్త కనిపించడం లేదని కోడూరు పోలీస్ స్టేషన్‌లో భార్య ఫిర్యాదు చేసింది. కోడూరు ఎస్సై చాణిక్య తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం కోడూరు మండలం జరుగువానిపాలెం గ్రామానికి చెందిన మింగు బసవయ్య కనిపించడం లేదని అతని భార్య మీనాక్షి ఫిర్యాదు చేసిందన్నారు. గురువారం ఉదయం తాను నడుపుతున్న వ్యాన్‌ను తీసుకుని ఇంటి నుంచి బయటకు వెళ్లిన బసవయ్య ఇప్పటివరకు తిరిగిరాలేదని అతని ఫోన్ స్విచ్ ఆఫ్ వస్తుందని తెలిపారన్నారు. ఈ విషయంపై దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మత్తుతో జీవితాలు నాశనం : ఎస్ఐ

ప్రజాశక్తి-గన్నవరం : మత్తు పదార్థాల వలన కలిగే నష్టాలను తెలుసుకోవాలని ఆత్కూరు ఎస్ఐ చావా సురేష్ అన్నారు. వీరపనేనిగూడెం ఉన్నత పాఠశాలలో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వ్యక్తి ఉన్నతికి ప్రతిబంధకాలైన మత్తు పదార్థాలు జోలికి పోకుండా క్రమశిక్షణతో విద్యను అభ్యసించితే జీవితంలో కోరుకున్న లక్ష్యానికి చేరువవుతామని తెలిపారు. స్నేహితులు ఒత్తిడి చేశారనో అందరూ చేస్తున్నదే కదా అనో తేలిగ్గా తీసుకుని మత్తుపదార్థాలను సేవిస్తూ కూర్చుంటే వ్యసనాలుగా మారి వాటికి బానిసలు అవుతామన్నారు. మత్తు పదార్థాలను అలవాటు చేసుకోవడం ఎంత సులభం మానుకోవడం అంత కంటే కష్టం అన్నారు. ఎంత నష్టం జరుగుతుందో గుర్తించేలోపే భవిష్యత్తు అగమ్య గోచరమవుతుందని పేర్కొన్నారు.



ఉమెన్ సేఫ్టీ యాప్‌పై అవగాహన

ప్రజాశక్తి-గుడివాడ : జిల్లా ఎస్పి ఆర్.గంగాధర్ ఆదేశాల మేరకు గుడివాడ డిఎస్పీ దిరజ్ వినీల్ పర్యవేక్షణలో గుడివాడ టూటౌన్ సిఐ చిన్ని నాగప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక బస్టాండ్‌లో విద్యార్థుల స్మార్ట్ ఫోన్లో ఉమెన్ సేఫ్టీ ఆప్ డౌన్లోడ్ చేయించి ఫ్యూచర్స్‌ను టూటౌన్ ఎస్ఐ జాస్మిన్ వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు మహిళలు అత్యవసర పరిస్థితుల్లో ఈ యాప్‌ను వినియోగిస్తే సకాలంలో పోలీస్ శాఖ స్పందించి రక్షిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ శక్తి టీం పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-ఘంటసాల : ఈ నెల 10వ తేదీన జరిగే జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించాలని ఎంపిడిఓ డి.సుబ్బారావు అన్నారు. ఘంటసాల మండల పరిషత్ కార్యాలయంలో నులిపురుగుల నివారణ దినోత్సవ నిర్వహణ పై వైద్య ఆరోగ్య శాఖ, విద్యాశాఖ అధికారులతో శుక్రవారం ఎంపిడిఓ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ ఘంటసాల మండలంలో 1-5 ఏళ్ల వయసున్న చిన్నారులు 1305 మంది, 06-15 ఏళ్ల వయసున్న వారు 2170 మంది, 16-19 ఏళ్ల వయసున్న వారు 19 మంది చొప్పున మొత్తం 3585 మంది ఉన్నారని, వారిలో 1824 మంది బాలురు, 1764 మంది బాలికలు ఉన్నారన్నారు. వారందరికి నులిపురుగు నివారణ దినోత్సవం రోజున అల్బెండొజోల్ మందులు అందించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, హైస్కూల్స్, కళాశాల ఉన్న అర్హులైన బాల, బాలికలకు మధ్యాహ్నం భోజనం తర్వాత నులిపురుగు నివారణ మందులను ఇచ్చి వేయించాల్సిన బాధ్యత సంబంధిత అధికారుల పై ఉందన్నారు. మందులు వేయించడం ద్వారా బాల బాలికల్లో వచ్చే అనారోగ్యాలను అరికట్టడంలో తమవంతు సహకారం అందించిన వారు అవుతారని చెప్పారు.అనంతరం నులిపురుగుల నివారణ దినోత్సవం పోస్టర్లను ఆవిష్కరించి ఆయా పాఠశాలలు, కళాశాలల ప్రధానోపాధ్యాయులకు నులిపురుగు నివారణ మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బి.విజయ ప్రసాద్, ఎంఈఓ2 ఎండి మోమిన్, ఘంటసాల, ఘంటసాలపాలెం, శ్రీకాకుళం పీహెచ్సీ వైద్యులు వేమూరి ప్రమోద్ కుమార్, నిఖితా ప్రసాద్ పాల్గొన్నారు.



సాయం అందజేత

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి మండలం పెదప్రోలు శివారు ప్రశాంత్ నగర్‌కు చెందిన కాకి నాగమణి షుగర్ వ్యాధితో బాధపడుతూ రెండు కాళ్ళు తొలగించాల్సిన స్థితిలో ఉండగా పలువురు దాతలు వైద్య ఖర్చులకు పలువురు దాతలు ఫోన్ పే ద్వారా రూ.20,600 పరోక్షంగా రూ.25000 ఆర్థికంగా సమకూర్చారు. గురువారం రాత్రి విజయవాడ ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స తీసుకుంటున్న నాగమణిని దోవా గోవర్ధన్ దాతలు అందించిన ఆర్థిక సహకారాన్ని అందించి ధైర్యం చెప్పారు.



లక్ష్మణరావును గెలిపించాలని ప్రజా సంఘాల ప్రచారం

ప్రజాశక్తి-నందిగామ: కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న పిడిఎఫ్ అభ్యర్థి కెఎస్ లక్ష్మణరావును గెలిపించాలని కోరుతూ నందిగామ పట్టణంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. లక్ష్మణరావుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు కే గోపాల్, సయ్యద్ ఖాసిం, జి.గోపినాయక్ పాల్గొన్నారు.


విజయవాడ రూరల్‌లో...

జగ్గయ్యపేట: మండలంలోని రామచంద్రుని పేట, షేర్ మహమ్మద్‌పేట, గండ్రాయి, చిల్లకల్లు గ్రామాల్లో శుక్రవారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ నిరంతరం కార్మికులకు, ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు అందుబాటులో ఉంటూ ప్రజల కోసం పోరాటం చేసే వ్యక్తి లక్ష్మణరావుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.

తిరువూరు: లక్ష్మణరావుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎన్‌సిహెచ్ సుప్రజ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. లక్ష్మణరావు విజయాన్ని ఆకాంక్షిస్తూ శుక్రవారం తిరువూరు పట్టణంలో ప్రయివేట్, కార్పొరేట్ పాఠశాలల ఉపాధ్యాయులను, ప్రభుత్వ ఉద్యోగులను కలిశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగస్తులు పసుపులేటి సీనయ్య, పాకాల రామకృష్ణ, ప్రజాసంఘాల నాయకులు బలగాని వెంకటేశ్వరరావు, ఆకుల రవి, చెరుకు మోహన్‌కృష్ణ తదితరులు పాల్గొన్నారు.


తిరువూరులో...

విజయవాడ: విజయవాడ రూరల్ మండలం రామవరప్పాడు గ్రామంలో డోర్ టూ డోర్ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర కోశాధికారి కెఆర్‌కె మూర్తి, జిల్లా కమిటీ సభ్యులు ఎం.సోమేశ్వరరావు, విజయవాడ రూరల్ మండల కార్యదర్శి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




మెక్ డొనాల్డ్స్ ప్రారంభం

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: మెక్ డోనాల్డ్స్ లాంటి ప్రముఖ వ్యాపార సంస్థలు ఇబ్రహీంపట్నంలో తమ బ్రాంచ్ ఏర్పాటు చేయటం శుభ పరిణామమని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య అన్నారు. ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన మెక్ డోనాల్డ్ మెక్ కాఫీను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మెక్ డోనాల్డ్స్ లాంటి మల్టీ నేషనల్ కంపెనీలు ఇబ్రహీంపట్నం వైపు రావడం సంతోషకరమని, తద్వారా స్థానికంగా ఉన్న యువతి యువకులకు ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి లభిస్తుందని అన్నారు. మరిన్ని సంస్థలు ఈ దిశగా ప్రయత్నాలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెక్ డోనాల్డ్ సంస్థ ప్రతినిధులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆర్‌కెలో ముగిసిన సాంకేతిక సదస్సు

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: ఆర్‌కె కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో 6, 7 తేదీల్లో ఈసీఈ విభాగం, ఐఈటీఈ విజయవాడ వారి సహకారంతో నిర్వహించిన సాంకేతిక సదస్సు ముగిసింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.రామకృష్ణయ్య మాట్లాడుతూ ఇటువంటి సాంకేతిక



సదస్సులను ప్రతి విభాగం వారు నిర్వహించి విద్యార్థుల్లో పోటీతత్వాన్ని పెంచాలన్నారు. ఈ సాంకేతిక పోటీల్లో వివిధ కళాశాల విద్యార్థులు సుమారు 200 మందికి పైగా పాల్గొన్నారు. ఈసిఈ విభాగం వారు పేపర్ ప్రజెంటేషన్, పోస్టర్ ప్రజెంటేషన్, టెక్నికల్ క్విజ్, ట్రెజర్ హంట్, ప్రాజెక్ట్ ఎక్స్పో వంటి పోటీలు నిర్వహించి వారిలో ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఈసీఈ విభాగాధిపతి రాజేంద్ర ప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సాయిరాం, కళాశాల చైర్మన్ మద్దులూరి మాలకొండయ్య పాల్గొన్నారు.

డిగ్రీ విద్యార్థుల క్షేత్రస్థాయి పరిశీలన

ప్రజాశక్తి-మైలవరం: స్థానిక డాక్టర్ లక్కిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల వక్షశాస్త్ర విద్యార్థులు మద్రాస్ కి ఎడ్యుకేషనల్ టూర్‌కు



వెళ్లినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఈ ల్లా రవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎడ్యుకేషనల్ టూర్ లో భాగంగా విద్యార్థినీ విద్యార్థులు మద్రాస్ యూనివర్సిటీ అక్కడ జరుగుతున్న పరిశోధనల గురించి తెలుసుకున్నారని అన్నారు. మద్రాస్ గవర్నమెంట్ మ్యూజియంలో చోళులు, చాళుక్యులు, రాష్ట్ర కూ టలు, సోడా జానపదాల కాలంలో వాడిన వివిధ రకాల వస్తువులు ఆయుధాల గురించి ప్రత్యక్షంగా తెలుసుకున్నట్లు వివరించారు. వివిధ రకాల శిల్పాలు రకరకాల నాణ్యాల గురించి , దక్షిణ భారతదేశంలో అతిపెద్ద లైబ్రరీ చెన్నైలోని అన్న సెంటినరీ లైబ్రరీని సందర్శించినట్లు వివరించారు.

కార్మికులకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-కంచికచర్ల: జనసేన నాయకుడు దేవిరెడ్డి శ్రీనివాసరావు తన పుట్టిన రోజు పురస్కరించుకొని పంచాయితీ పారిశుధ్య



కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేశారు. శుక్రవారం స్థానిక నెహ్రూ సెంటర్లో శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక శివాలయం ధర్మకర్త శ్రీరాముల వెంకట రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

గుండె జబ్బులపై అవగాహన

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ డివిఆర్ ఏరియా ఆసుపత్రిలో గుండె జబ్బుల కారణంగా సంభవించే ఆకస్మిక మరణాలను నివారించేందుకు స్టెమి గుండెకు భరోసా అనే అవగాహన సదస్సు ఇన్చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ సీతారావమ్మ అధ్యక్షతన హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ వేపూరి నాగేశ్వరావు సమక్షంలో నిర్వహించారు. చాతి నొప్పి, భుజం లాగడం, ఆయాసం, గుండె దడ, స్పృహ కోల్పోవడం వంటి గుండెపోటు లక్షణాలు కలిగినప్పుడు మొదటి గంటలోపే ఏరియా ఆసుపత్రికి తీసుకువస్తే 45 వేల రూపాయల ఖరీదు గల ఇంజక్షన్ ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు. అనంతరం విజయవాడ గవర్నమెంట్ హాస్పిటల్లోని గుండె వైద్య నిపుణులతో సంప్రదించి రోగిని ప్రత్యేక వాహనంలో విజయవాడకు



పంపించడం జరుగుతుందని స్పెషలిస్ట్ వైద్యులు సంపత్ వివరించారు. ఇప్పటివరకు నందిగామ పరిసర ప్రాంత ప్రజలు 12 మందికి ఈ ఇంజక్షన్ ఉచితంగా అందించి వారి ప్రాణాలను కాపాడినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా గుండెపోటు జాగ్రత్తలకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు.

రామలింగేశ్వరస్వామి కల్యాణ మహోత్సవాలు

ప్రజాశక్తి- నందిగామ: నందిగామ పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీ శుక శ్యామలాంబ సహిత రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ ఈవో బి గంగాధర్, ఆలయ అనువంశిక ధర్మకర్త వాసిరెడ్డి మురళి రాఘవకుమార్ పర్యవేక్షణలో శుక్రవారం ఏడో తేదీ నుండి ఆరు రోజుల పాటు జరగనున్న ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పారిశుధ్య పనులు ముమ్మరం

ప్రజాశక్తి-వీరులపాడు: మండలంలో అల్లూరు గ్రామం పంచాయతి ఆధ్వర్యంలో బీసీ కాలనీ ఎస్సీ ఏరియా ఎస్టీ ఏరియాలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం పారిశుధ్య పనులు చేపట్టినట్టు పంచాయతీ కార్యదర్శి బి అజయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా కార్యదర్శి అజయ్ కుమార్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు రోడ్డు విరువైపులా చెత్త వేయకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ప్రజలు సహకరిస్తేనే తప్ప గ్రామాల అభివృద్ధి జరిగే పరిస్థితి ఉండదని తెలిపారు.



గుణదల ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: బలిసికా హోదాకు అనుగుణంగా గుణదలమాత పుణ్యక్షేత్రం నూతన చర్చి నిర్మాణం శరవేగంగా జరుగుతుందని విజయవాడ కతోలిక పీఠం బిషప్ తెలగతోటి జోసఫ్ రాజారావు తెలిపారు. గుణదల లూర్దుమాత 101 వసంతాల మహోత్సవాల సందర్భంగా శుక్రవారం సోషల్ సర్వీస్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మహోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9వ తేదీ నుండి ప్రారంభమయ్యే గుణదల లూర్దుమాత మహోత్సవాలకు ముఖ్య అతిథులుగా నల్గొండ పీఠాధిపతులు (బిషప్) డాక్టర్ కరణం దమన్ కుమార్, ఖమ్మం పీఠాధిపతులు డాక్టర్ సగిలి ప్రకాష్, కర్నూలు పీఠాధిపతులు (బిషప్) డాక్టర్ గోరంట్ల జ్వాన్నేసు తదితర పీఠాధిపతులు హాజరవుతున్నారని అన్నారు. ఈ సంవత్సరం మహోత్సవాలకు సుమారు పది లక్షలకు పైగా యాత్రికులు వస్తారని అంచనా వేయడం జరుగుతుందన్నారు. విజయవాడ కతోలిక పీఠం మోన్సిన్యోర్ ఫాదర్ మువ్వల ప్రసాద్ మాట్లాడుతూ కతోలిక సాంప్రదాయ పద్ధతిలో పూజా కార్యక్రమాలు, ప్రార్థనలు, ఉత్సవాలు జరుగుతాయని తెలిపారు. గుణదల మాత పుణ్యక్షేత్రం రెక్టర్ ఫాదర్ యేలేటి విలియం జయరాజు స్వామి మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల అధికారుల సమన్వయంతో ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సోషల్ సర్వీస్ సెంటర్ డైరెక్టర్ ఫాదర్ తోట సునీల్‌రాజు పాల్గొన్నారు.

పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలి : కలెక్టర్



ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: రానున్న 30 రోజులు అత్యంత కీలక సమయమని, విద్యార్థుల భవిష్యత్‌ను నిర్ణయించే పదో తరగతి పరీక్షలను ధైర్యంగా ఎదుర్కొనేలా విద్యార్థులను సన్నద్ధం చేయడంతో పాటు వివిధ సబ్జెక్టుల్లో వెనుకబడిన వారిపై ప్రత్యేక శ్రద్ధపెట్టి నూరు శాతం ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని, అత్యవసరమైతే తప్ప శెలవులు పెట్టొద్దని జిల్లా కలెక్టర్ డా. జి లక్ష్మీశ ఉపాధ్యాయులను ఆదేశించారు. మార్చి 17వ తేదీ నుండి పదవ తరగతి పరీక్షలు జరగనున్న నేపథ్యంలో విద్యార్థుల విద్యా ప్రమాణాలను స్వయంగా పరిశీలించేందుకు శుక్రవారం కలెక్టర్ ఇబ్రహీంపట్నం మూలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. పదవ తరగతి విద్యార్థులతో జిల్లా కలెక్టర్ ముచ్చటిస్తూ విద్యార్థుల మేధా శక్తిని పరిశీలిస్తూ పలు ప్రశ్నలు వేశారు. డిజిటల్ బోర్డుపై గణితం, సోషల్ స్టడీస్‌కు సంబంధించి విద్యార్థులతో సమాధానాలు రాయించారు. అనంతరం ఉపాధ్యాయుల హాజరు పట్టీని పరిశీలించి ఏడుగురు ఉపాధ్యాయులు శెలవు పెట్టడాన్ని గమనించి అసంతృప్తిని వ్యక్తం చేశారు. పరీక్షలు సమీపిస్తున్న ఇలాంటి కీలక సమయంలో చిన్న కారణాలతో ఉపాధ్యాయులు సెలవులు వినియోగించడం సరికాదన్నారు. ఇప్పటి నుంచి ఉపాధ్యాయులు పరీక్షలు పూర్తయ్యేవరకు ప్రతిరోజు పాఠశాలకు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. కలెక్టర్ వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.డేవిడ్ రాక్‌ఫెల్లర్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ జి.వరప్రసాద్, వీఆర్‌వో సందీప్ తదితరులు ఉన్నారు.

ఎంఎస్ఎంఇ సర్వేలో వేగం పెంచండి

రాష్ట్ర పారిశ్రామిక శాఖ మార్గదర్శకాలకు అనుగుణంగా చేపట్టిన సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థల (ఎంఎస్ఎంఈ) సర్వేలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ క్షేత్రస్థాయి సిబ్బందిని ఆదేశించారు. ఇబ్రహీంపట్నం మూలపాడులో గ్రామ సచివాలయ సిబ్బంది చేస్తున్న ఎంఎస్ఎంఈ సర్వే కార్యకలాపాలను శుక్రవారం కలెక్టర్ పరిశీలించారు. వస్త్ర దుకాణం నడుపుతున్న ఓ మహిళ నుంచి వివరాలు సేకరించి, ఎంఎస్ఎంఈ (ఉద్యమ్) సర్వే యాప్‌లో పొందుపరిచే విధానాన్ని పరిశీలించారు. ప్రస్తుతం అమలవుతున్న వివిధ ప్రభుత్వ ఆర్థిక చేయూత పథకాలను ఉపయోగించుకొని వ్యాపారాన్ని విస్తరించుకోవడం ద్వారా ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులేయొచ్చని కలెక్టర్ లక్ష్మీశ మహిళకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోటీతత్వ, ఆరోగ్యకర పారిశ్రామిక ఆర్థిక వ్యవస్థను పెంపొందించే లక్ష్యంతో ఈ సర్వేను చేపట్టడం జరిగిందన్నారు. పారిశ్రామిక యూనిట్ల అవసరాలపై స్పష్టమైన అవగాహనకు, ఎంఎస్ఎంఈ యూనిట్లలో సాంకేతిక వినియోగం, నిర్వహణ నైపుణ్యాల్లో లోపాలను

అంకితభావంతో పనిచేస్తే గుర్తింపు

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్(గన్నవరం) : అంకిత భావంతో పనిచేస్తే గుర్తింపు లభిస్తుందని విద్యుత్ శాఖ హనుమాన్ జంక్షన్ ఏడిఈ బి. శ్రీనివాసరావు అన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉంగుటూరు మండలం పెదవుటుపల్లి,ఆత్కూరు గ్రామాల విద్యుత్ శాఖ లైన్ మాన్ మొక్కపాటి రాజశేఖర్ ఇటీవల జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ లైన్ మెన్ గా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత రాజశేఖర్ ను ఆ శాఖ అధికారులు ,ఆత్కూరు, పెద ఆవుటపల్లి గ్రామాలు పెద్దలు, గ్రామస్తులు శాలువాలు, పూలమాలలు, పుష్ప గుచ్చాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏడీఈ మాట్లాడుతూ రాజశేఖర్ విధుల్లో నిరంతరం ఎంతో అప్రమత్తంగా ఉండి విద్యుత్ ప్రజలకు మెరుగైన సేవలు అందించారన్నారు. తేలప్రోలు ఏఈ జె. దుర్గారావు, వీరవల్లి ఏఈ యు. మురళీకష్ణ, గన్నవరం ఏ ఈ ఏ. వెంకటరాజు, ఆత్కూరు, పెద్ద ఆవుటపల్లి గ్రామాల పెద్దలు అడుసుమిల్లి రంగ దామారావు పాల్గొన్నారు.

పశుపోషణకు ముందుకు రావడం అభినందనీయం



గేదెల డెయిరీ ఫామ్ ప్రారంభిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-ఉయ్యూరు : సుదీర్ఘకాలంగా విద్యాసంస్థల నిర్వహణతో పాటు శ్రీవిశ్వశాంతి విద్యాసంస్థల అధినేత మాదల సుబ్రమణ్యేశ్వరరావు పశువులపై ప్రేమతో పశుపోషణ సంవర్ధవంతంగా చేపట్టడం అభినందనీయమని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ టి దామోదర్ నాయుడు ప్రశంసించారు. విద్యాసంస్థల ఆవరణలో నూత నంగా పెద్దయెత్తున ముర్రాజాతి గేదెల డెయిరీ ఫామ్, షెడ్డును కృష్ణా మిల్క్ యూనియన్ అధ్యక్షుడు చలసాని ఆంజనేయులతో కలసి శుక్రవారం ప్రారం భించారు. ఈసంద ర్భంగా మాట్లాడుతూ నేటి రోజుల్లో ప శుపోషణ భారంగా భావించి పశువుల పెంపకా నికి రైతులు, పశుపోషకులు దూరమ వుతున్న పరిస్థితుల్లో విద్యాసంస్థలు నడుపుతూ పశువులపై ప్రేమతో పశు పోషణ పై అంతే శ్రద్ధ చూపిస్తూ విద్యార్థులకు కావలసిన మెరుగైన వసతులు కల్పిస్తూ పోషక విలువలు కలిగిన పాలు, ఇతర పదార్థాలు ఆహారంలో వారికి అందించడం అభినందనీ యమని కొనియాడారు. పశుపోషణ చేపట్టే వారికి అవసరమైన సహాయాన్ని ప్రభు త్వం అందచేస్తుందని, గ్రామాల్లో వ్యవసా యానికి తోడుగా రైతులు పశుపోషణ చేప ట్టాలన్నారు. ముర్రాజాతి గేదెలతో పెద్ద యెత్తున డైరీ ఫామ్ నిర్వహించడం అభినందనీయమని మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వ రరావు అన్నారు. జిల్లాలో పాడి పరిశ్రమ అభివద్ధికి కష్ణామిల్క్ యూనియన్ విశేష కషి చేస్తుందని యూనియన్ అధ్యక్షుడు చ లసాని ఆంజనేయులు అన్నారు. ఈ కార్యక్రమంలో డీహెచ్ఓ చిననరసింహులు, డీడీ గోపీచంద్, ఏడీ రా మశేఖర్, వాస్తు విశారద కో మల్లిఖార్జునరావు, కె ఈశ్వరబాబు, రైతులు, పలువురు ప్రముఖులు ఈకార్యక్రమానికి హాజరయ్యారు. డైరీ విశేషాలను మాదల సుబ్రమణ్యే శ్వరరావు, మాదల సూర్యశేఖర్, సుష్మ పాల్గొన్నారు.

12 నుంచి స్వర్ణభారత్ ట్రస్ట్‌లో వివిధ కోర్సులపై శిక్షణ

ప్రజాశక్తి-ఉంగుటూరు : మండలపరిధిలోని ఆత్కూరు స్వర్ణ భారత్ ట్రస్ట్‌లోని అబ్దుల్ కలాం నైపుణ్య శిక్షణ కేంద్రంలో ఈనెల 12 వ తేదీ నుండి ఎలక్ట్రిషన్, ఏసీ టెక్నీషియన్, సోలార్ టెక్నీషియన్ కోర్సులలో ఉచిత శిక్షణ లకు దరఖాస్తులు కోరుతున్నట్లు స్వర్ణ భారత్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్ట్ దీపా వెంకట్ తెలిపారు. 18 నుండి 35 సంవత్సరముల వయసు, పది, ఇంటర్, ఐటిఐ చదివిన వారు ఈ శిక్షణకు అర్హులన్నారు. ఉచిత వసతి, ఉచిత భోజనం, ఉచిత వైద్య సదుపాయం శిక్షణా కాలం మూడు మాసాలు, శిక్షణ అనంతరం సర్టిఫికెట్ తో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, ఇరత వివరాలకు 9666422627, 9492787399, 8309031720 నెంబర్ లను సంప్రదించాలని కోరారు.



సమావేశంలో పాల్గొన్న అధికారులు

సాగర సంగమ స్నానాల ఏర్పాట్లపై అధికారుల తర్జనభర్జన

ప్రజాశక్తి-కోడూరు : మాఘ శుద్ధ పౌర్ణమి పర్వదిన్న సందర్భంగా హంసలదీవి సాగర తీరాన జరిగే పవిత్ర స్నానాల ఏర్పాట్లపై అధికారుల, దేవాలయ పర్యవేక్షకుల మధ్య వాదనలు జరిగాయి. శుక్రవారం కోడూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో సుధా ప్రవీణ్ అధ్యక్షతన ఈనెల 12న జరగనున్న సింధూ స్నానాల ఏర్పాట్లపై ఉన్నత స్థాయి అధికారుల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పవిత్ర కష్ణ సంగమ ప్రదేశంలో భక్తులు స్నానాలు చేసేందుకు అనుమతులు నిరాకరిస్తున్నట్లు సముద్ర స్నానాలకే అనుమతిస్తున్నట్లు అధికారులు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పవిత్ర సంగమ విశిష్టత ఏమిటి సంగమ ప్రదేశంలో స్నానాలు ఆచరించాలని భక్తుల ఎందుకు ఆకాంక్షిస్తారన్న అంశం కనీస చర్చ కూడా జరుగలేదు. ప్రతి ఏటా సింధు స్నానాలకు సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు కనీసం సంఘమ ప్రదేశం వద్ద స్నానాలకు అనుమతించక పోయినా జల్లు స్నానమైన ఏర్పాటు చేస్తారేమోనని ఎదురు చూస్తున్నారు. ఈ స్నానాల ఏర్పాట్లకు నిధులు సమకూర్చుట కొరకు అధికారులకు, దేవాలయ నిర్వాహకుల మధ్య స్పష్టత రాకపోవడంతో సమావేశం అసంతప్తిగా ముగిసింది.

ఎపిఎన్‌జిఓ భవనం ప్రారంభం



ఎన్జీఓ హెూమ్ ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ, తదితరులు

ప్రజాశక్తి-ఉయ్యూరు : రాష్ట్రంలో ఉద్యోగుల సంక్షేమం కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. స్థానిక బైపాస్ రోడ్డు సమీపాన నూతనంగా నిర్మించిన ఏపీ ఎన్జీ జీవోస్ అసోసియేషన్ ఉయ్యూరు తాలూక యూనిట్ సజ్జా రామారావు ఎన్జీజీఓ భవనాన్ని అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కేవీ శివారెడ్డి, ప్రధాన కార్యదర్శి విద్యాసాగర్ తో కలసి శుక్రవారం ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఉయ్యూరులో ఎన్జీజీ ఓస్ హెమ్ ఏర్పాటుచేసుకోవడం అభినందనీయమన్నారు. రాష్ట్రఆర్థిక పరిస్థితి ఇబ్బంది కరం గా ఉన్నప్పటికి ఉద్యోగుల సంక్షేమం, సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఎన్జీజీవోస్ హెూమ్ కు అవ సరమైన స్థలం విరాళంగా ఇచ్చిన సజ్జా వెంకటేశ్వర రావుకు కతజ్ఞతలు తెలిపారు. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కేవీ శివారెడ్డి అసోసియేషన్ పశ్చిమ కష్ణాజిల్లా సహాధ్యక్షుడు పి రమేవ్, కార్యదర్శి సత్యనారాయణ రెడ్డి, ఉయ్యూరు అసోసియేషన్ అధ్యక్షుడు బి వెంకటేశ్వరరావు, కార్యదర్శి మీగడ శ్రీని వాసరావు, కోశాధికారి ఏటుకూరి శ్రీకష్ణ తదితరులు పాల్గొన్నారు.

కెఎస్ లక్ష్మణరావును గెలిపించాలని విస్తృత ప్రచారం



గన్నవరంలో...

ప్రజాశక్తి-గన్నవరం : ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థి కె ఎస్ లక్ష్మణరావును గెలిపించాలని కోరుతూ శుక్రవారం గన్నవరం పట్టణంలో ప్రజా సంఘాల నాయకులు ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ప్రైవేటు సంస్థల్లో యువకులను ఉద్యోగులను కలుసుకొని కరపత్రాలు పంపిణీ చేశారు. లక్ష్మణరావు గెలుపుకు మద్దతు ఇవ్వాలని అభ్యర్థించారు. ఉపాధ్యాయ, ఉద్యోగ సమస్యలు పరిష్కారం కావాలంటే పిడిఎఫ్ గెలుపొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ :** కే.ఎస్ లక్ష్మణ్ రావు విజయాన్ని కాంక్షిస్తూ ది కష్ణ జిల్లా ఇండస్ట్రియల్ అండ్ ఆటోమొబైల్ వర్కర్స్ యూనియన్ గుడివాడ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ శుక్రవారం జరిగింది. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ సి పి రెడి, యూనియన్ అధ్యక్షులు అబ్దుల్ హమీద్ అలియాస్ అమీర్, ప్రధాన కార్యదర్శి అబ్దుల్ కుద్దుస్, సిఐటియు పట్టణ కార్యదర్శి టి లక్ష్మణరావు, నాయకులు బొబ్బరపల్లి ఆంజనేయులు, రాజు బోయిన వీర్రాజు, ఎస్. ఎం మొహిద్దీన్ బాషా, అన్నమనేడి వెంకట రమణ పాల్గొన్నారు. **పామర్రు :** కె ఎస్ లక్ష్మణరావు విజయవాన్ని కాంకిక్షస్తూ ఆత్మీయ సమావేశం పామర్రు సిఐటియు కార్యాలయంలో శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో పిడిఎఫ్ అభ్యర్థి కె ఎస్ లక్ష్మణరావుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. సిఐటియు జిల్లా నాయకులు చంద్రపాల్, ఓ గంగాధర్, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేంద్ర, యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి సొంటి అంక రవి. సిఐటియు నాయకులు ఇంటి రాజు. వేము పెదబాబు. ముళ్ళపూడి విల్సన్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కంకిపాడు :** కె ఎస్ లక్ష్మణ రావుకు ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ప్రజాసంఘాల నాయకులు కంకిపాడులో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 27వ తేదీన జరిగే ఎన్నికలలో లక్ష్మణరావుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి.రంగారావు, నరేష్, కుమారి, శ్రీహరి, సుబ్బారావు శివశంకర్, పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉంగుటూరు :** మండల కేంద్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, పాఠశాలల్లో, బ్యాంకుల యందు, ప్రభుత్వాసుపత్రుల్లో, సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయులను కలిసి కృష్ణా గుంటూరు జిల్లాల పిడిఎఫ్ అభ్యర్థి కే ఎస్ లక్ష్మణరావు ను గెలిపించాలని కోరుతూ ప్రజా సంఘాల నాయకులు ప్రచారం నిర్వహించారు. కౌలు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు టివి లక్ష్మణ స్వామి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి అజ్మీరా వెంకటేశ్వరరావు, రైతు సంఘం నాయకులు మాగంటి సాంబశివరావు, సలీం మహేష్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కోడూరు :** కోడూరులోని గొల్ల పాలెం రోడ్డులో గల మార్కిస్ట్ భవనం వద్ద పిడిఎఫ్ అభ్యర్థి కె ఎస్ లక్ష్మణరావు గెలుపును కాంక్షిస్తూ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. 27వ తేదీన జరిగే ఎన్నికల్లో కేఎస్ లక్ష్మణరావు కు ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని, మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలు పర్యటించి గ్రాడ్యుయేట్స్ కు అవగాహన కల్పించాలని చర్చించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు మర్రపు పోలి నాయుడు, రైతు సంఘం నాయకులు ఆవులు బసవయ్య, తమ్మ రత్తయ్య, సిఐటియు మండల అధ్యక్షులు విక్టోరియా, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి పోలాబత్తిన మోహన్ రావు, మత్స్య కార్మిక సంఘం నాయకులు పి.శ్రీనివాసరావు, యుటిఎఫ్ నాయకులు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-చల్లపల్లి :** మొవ్వ మండలం ప్రజా సంఘాల, కార్మిక, ఉద్యోగ, యుటిఎఫ్ సంఘాల ఆధ్వర్యంలో మొవ్వ మండలంలోని కూచిపూడి, పెదపూడి గ్రామాలలో కరపత్రాలను పంపిణీ చేశారు. కౌలు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శీలం నారాయణరావు, యుటిఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు రత్నగిరి, రవీంద్రబాబు, సిఐటియు మండల నాయకులు కాకి రాజశేఖర్, కొడాలి శ్రీనివాస్ రావు, చిగురుపల్లి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మోపిదేవి :** కే ఎస్ లక్ష్మణరావు గెలుపు కోసం శుక్రవారం మోపిదేవిలో వివిధ ప్రజా సంఘాల నాయకులు ప్రచారం చేపట్టారు. మండల సిఐటియు కార్యదర్శి సిరివెళ్ల రాజశేఖర్, మండల సిపిఎం కమిటీ సభ్యులు కర్ర వెంకటేశ్వరావు, బెజవాడ నాగేశ్వరావు, చల్లపల్లి సిపిఎం మండల కమిటీ కార్యదర్శి యద్దనపూడి మధు, మరిదు సురేష్ బాబు మద్దాల వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఘంటసాల :** ఉపాధ్యాయ ఉద్యోగ అధ్యాపక, నిరుద్యోగ, కార్మిక, కర్షక, వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం ఘంటసాలలో ఆత్మీయ సమావేశం చేశారు. లక్ష్మణరావు గెలుపు కోసం ప్రతి సంఘం నుంచి పూర్తిస్థాయిలో శ్రమించి కృషి చేయాలని తీర్మానించారు. గీత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు వాకా రామచంద్రరావు, సిఐటియు నాయకులు మహమ్మద్ కరిముల్లా, సిపిఎం ఘంటసాల మండల కార్యదర్శి మేడంకి వెంకటేశ్వరరావు, భలే రమేష్, శ్రీనివాసరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-చల్లపల్లి (మొవ్వ) :** కెఎస్ లక్ష్మణరావు అఖండ విజయం చేకూర్చాలని కోరుతూ మొవ్వ మండలం ప్రజా సంఘాల, కార్మిక, ఉద్యోగ, యుటిఎఫ్ సంఘాల ఆధ్వర్యంలో కూచిపూడిలో నిర్వహించిన సంయుక్త సమావేశంలో ప్రజాసంఘాల నాయకులు కోరారు. యుటిఎఫ్ గౌరవాధ్యక్షులు పాగోలు రమేష్, కౌలు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శీలం నారాయణరావు, యుటిఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు రత్నగిరి, రవీంద్రబాబు, సిఐటియు మండల నాయకులు కాకి రాజశేఖర్, కొడాలి శ్రీనివాస్ రావు, చిగురుపల్లి సుబ్రహ్మణ్యం, చిన్ని, ఎస్తేరు రాణి, రైతు సంఘం నాయకులు మద్దుల బసవరావు, తదితరులు పాల్గొన్నారు. ముందుగా సమావేశంలో ఎమ్మెల్సీ అభ్యర్థి లక్ష్మణరావు గెలుపుకోరుతూ కరపత్రాన్ని ఆవిష్కరించారు.



గుడివాడలో...



మొవ్వలో...



పామర్రులో...



ఉంగుటూరులో.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి : సిఐ

ప్రజాశక్తి-కంచికచర్ల: సమాజంలో నానాటికి పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు అవగాహన, అప్రమత్తత కలిగి ఉండాలని నందిగామ రూరల్ సిఐ డి.చవాన్ తెలిపారు. స్టేట్ బ్యాంక్ జోనల్ మేనేజర్ మనీష్ కుమార్ సింగ్, రీజినల్ మేనేజర్ బట్టు నవీన్ బాబుల ఆదేశాల మేరకు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కంచికచర్ల బజార్ బ్రాంచ్ మేనేజర్ మామిడాల సురేంద్ర ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై విభూతి బ్రదర్స్ కళాజాత ద్వారా (బుర్రకథ కళాకారులు) ప్రజలకు అవగాహన కార్యక్రమంను శుక్రవారం కంచికచర్ల బస్టాండ్‌లో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బిఐ బ్యాంక్ మేనేజర్ ఎం.సురేంద్ర, కంచికచర్ల ఎస్సై రాజు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శుల సంఘం ఏర్పాటు

ప్రజాశక్తి-వీరులపాడు: జుజ్జూరు గ్రామంలో జల్లి ఏసోబు కమ్యూనిటీ మీటింగ్ హాల్లో మండల విస్తరణ అధికారి



సీతారామరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పంచాయతీ కార్యదర్శుల సంఘాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షునిగా ఐవి రామారావు, ప్రధాన కార్యదర్శిగా వై.సునీల్‌కుమార్, ఉపాధ్యక్షులుగా టి.సాంబశివరావు, కోశాధికారిగా అజయ్ కుమార్, జాయింట్ సెక్రెటరీ టి.వీరభద్రరావు తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

వెంకట్రావు నామినేషన్ దాఖలు

ప్రజాశక్తి-కంచికచర్ల: కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికకు డాక్టర్ కందుల వెంకటరావు శుక్రవారం గుంటూరులో నామినేషన్ దాఖలు చేశారు. కంచికచర్ల, నందిగామ పరిసర ప్రాంతాల్లో గత 25 ఏళ్లుగా శ్రీ సాయి సిద్ధార్థ విద్యాసంస్థ నిర్వహణతో పాటు, ఎన్నో కళాశాల్లో ఎన్నో వేల మందికి విద్యనందించారు. తాను నిరుద్యోగులకు పూర్తిగా అండగా ఉండి, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా వెంకట్రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కందుల శాంతి శ్రీ, న్యాయవాది బర్రె శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ముచ్చింతల సర్పంచ్ జనసేనలో చేరిక

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పెనుగంచిప్రోలు మండలం ముచ్చింతల గ్రామ సర్పంచ్ జక్కులూరి రాంబాబు ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. రాంబాబుకు జనసేన పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.గ్రామంలో పార్టీని బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నూకవరపు శ్రీనివాసరావు, వడ్డీకాసులు, కోనూరి ప్రహ్లద్, అన్నేపాక నరసింహారావు, బొల్లా హనుమంతరావు, న్యాయవాది సామినేని రాము పాల్గొన్నారు.

తిరుమలగిరిని దర్శించుకున్న ప్రిన్సిపల్ సెక్రటరీ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని తిరుమలగిరి శ్రీ వెంకటేశ్వరస్వామిని శుక్రవారం రాష్ట్ర ఎండోమెంట్స్ ప్రిన్సిపాల్



సెక్రటరీ వినయ్ దంపతులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు రామకృష్ణాచార్యులు స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారికి స్వామి వారి శేషవస్త్రం, ప్రసాదం ఆలయ చైర్మన్ కొమరగిరి భరద్వాజ్, ఆలయ కార్యనిర్వహణాధికారి ప్రసాద్ అందజేశారు.

ఆలయ పునర్నిర్మాణానికి రూ.లక్ష విరాళం

ప్రజాశక్తి-తిరువూరు: తిరువూరు జగన్నాధపురం కాలనీలోని ఆంజనేయస్వామి దేవాలయం పునర్నిర్మాణానికి దాత బత్తుల ఆంజనేయులు రూ.లక్ష విరాళం అందించారు. దేవాలయ ట్రస్ట్ సభ్యులు కొల్లిపర సుబ్బారావుకు శుక్రవారం నగదు అందజేశారు. ఆలయ నిర్మాణానికి దాతలు సహకారం అభినందనీయమని సుబ్బారావు కొనియాడారు.

డ్రైనేజీ పనులు పరిశీలన

ప్రజాశక్తి-మైలవరం: మండలంలోని గెలవడం గ్రామంలో ప్రవాస భారతీయులు లక్కిరెడ్డి అనిమిరెడ్డి తన సొంత నిధులతో నిర్మిస్తున్న సిమెంట్ రహదారులను, డ్రైనేజీ పనులను స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్మభూమి పై మమకారంతో అనిమిరెడ్డి వెల్వడం గ్రామం అంతా సిమెంట్ రహదారులు, డ్రైనేజీలు నిర్మించడం అభినందనీయ మన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపి కార్యకర్త ఆత్మహత్యాయత్నం

ఎంఎల్‌ఎ కొలికపూడి వేధింపులే కారణమంటూ సెల్ఫీ వీడియో

ప్రజాశక్తి-తిరువూరు: తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు తమను అరాచకం చేస్తున్నారని సుమారు ఐదు నెలల క్రితం చిట్టేల సర్పంచ్ తుమ్మ లపల్లి శ్రీనివాసరావు భార్య నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్యాయత్నంకు పాల్పడ్డారు. గత నెలలో ఎ.కొండూరు మండలం గోపాలపురం పంచాయతీ వార్డు సభ్యులైన గిరిజన మహిళ పురుగు మందు సేవించి ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డారు. తాజాగా పెద్దవరం గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త పల్లికంటి దేవిడ్ ఎమ్మెల్యే పెట్టే ఇబ్బందులు తట్టుకోలేక తాను ఆత్మహత్య చేసుకుంటున్నానని అధినేత చంద్రబాబుకు తెలియచేస్తూ సోషల్ మీడియాలో పెట్టిన సెల్ఫీ వీడియో హల్‌చల్



దేవిడ్

చేస్తోంది. గురువారం పురుగు మందు సేవించి ఆత్మహత్యాయత్నంకు పాల్పడిన దేవిడ్‌ను కొంతమంది గ్రామస్తులు అతన్ని తిరువూరులోని ఒక ప్రయివేటు ఆసుపత్రికి తరలించగా వైద్యులు ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం విజయవాడ తరలించారు. ప్రాణాపాయం నుండి దేవిడ్ బయట పడినట్లు గ్రామస్తులు తెలిపారు. ఎమ్మెల్యే మంచిగా ఉన్నత సేవ ఉంటూ నాలాంటి పేద కార్యకర్తలనే కాకుండా సీనియర్ నాయకులను కూడా పార్టీ నుండి దూరం చేస్తున్నారని దేవిడ్ వీడియోలో వెల్లడించారు. తనపై తప్పుడు కేసులు పెట్టించి అరెస్టు చేయించటానికి పోలీసులను ఇంటికి పంపుతున్నారని చెప్పారు. ఎమ్మెల్యే అరాచకాలకు తిరువూరు నియోజకవర్గంలో పార్టీ నష్టపోకుండా ఉండాలంటే అతనిపైన, పెద్దవరం గ్రామంలో వైసిపి నేతలతో కలిసి పార్టీ ని దెబ్బతీస్తున్న కొంతమంది నాయకులను టిడిపి నుండి సస్పెండ్ చేయాలని అధినేతకు డేవిడ్ విజ్ఞప్తి చేశారు.

పార్టీ ముసుగులో అరాచకాలు

పార్టీ ముసుగులో డేవిడ్ అరాచకాలు చేస్తూ సోషల్ మీడియా ద్వారా అసభ్యకర పోస్టులతో నాయకులను వేధిస్తున్నారని టిడిపి పెద్దవరం గ్రామ నాయకులు శుక్రవారం విలేకర్ల సమావేశంలో తెలిపారు. అతను గ్రామానికి చెందిన టిడిపి నాయకులను వ్యక్తిగతంగా జుగుప్సాకరంగా అసభ్యకరంగా దూషించాడని చెప్పారు. వైసిపి నాయకులతో కుమ్మక్కై పార్టీ నాయకులపై అసభ్యకరమైన పోస్టులు పెట్టా డని చెప్పారు. డేవిడ్‌ను టిడిపి నుండి గత పది రోజులు క్రితం సస్పెండ్ చేశామని, సస్పెండ్‌ను ఆమోదించాలని, ఎమ్మెల్యేకు, మండల అధ్యక్షులుకు, జిల్లా అధిష్టానానికి తెలియజేసినట్లు నాయకులు తాళ్లూరి వెంకటేశ్వరరావు, గద్దె హరినాథ్, కోలా వెంకన్న తదితరులు వెల్లడించారు.

విదేశీ విద్యామేళాకు విశేష స్పందన

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: ఐడిపి ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో విజయవాడలోని హోటల్ నోవాటెల్ అతిపెద్ద అంతర్జాతీయ విద్యా మేళా నిర్వహించారు. ఈ ఎడ్యుకేషన్ ఫెయిర్ ఆస్ట్రేలియా, కెనడాలో ఉన్నత విద్య అభ్యసించదలచిన విద్యార్థులకు ఉపయోగకరంగా నిలిచింది. ఈ విద్యా మేళాలో ప్రపంచవ్యాప్తంగా పేరుగాంచిన ఇరవైకి పైగా విశ్వవిద్యాలయాలు, విద్యా సంస్థలు హాజరయ్యాయి. ఈ మేళాకు 350 పైగా విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో 42 శాతం పురుషులు, 58 శాతం మహిళలు ఉన్నారు. అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్, డాక్టోరల్ స్థాయిలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులతో కలిసి విశ్వవిద్యాలయాల ప్రతినిధులతో ప్రత్యక్షంగా మాట్లాడారు. తమ విద్యా లక్ష్యాలకు అనుగుణంగా వ్యక్తిగత సలహాలు, మార్గదర్శకాన్ని పొందారు. ఆస్ట్రేలియా, కెనడా పట్ల విద్యార్థుల మక్కువ మరింత బలంగా కనిపించింది. ఈ విద్యా మేళాలో కోర్సు ఎంపిక, విశ్వవిద్యాలయాల ఎంపిక, ఇంటర్న్‌షిప్‌లు, స్కాలర్‌షిప్‌లు, విద్యా రుణాలు, వీసా ప్రక్రియ, ఉద్యోగ అవకాశాలు తదితర అంశాలపై సమగ్ర సమాచారం అందించారు. ఈ సందర్భంగా ఐడీపీ ఎడ్యుకేషన్ రీజినల్ డైరెక్టర్ (దక్షిణాసియా, కెనడా, లాటిన్ అమెరికా) పియూష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు సరైన నిర్ణయాలు తీసుకోవడానికి అవసరమైన సమాచారం, వనరులు, నిపుణుల మార్గదర్శనం అందించేందుకు ఎప్పుడూ ముందుంటామని చెప్పారు. ప్రపంచ స్థాయిలో విజయం సాధించేందుకు కావాల్సిన పూర్తి అవగాహనను అందించడమే తమ లక్ష్యమన్నారు. విద్యార్థుల ప్రయాణాన్ని మరింత సులభతరం చేయడానికి ఐడీపీ ఎడ్యుకేషన్ ఉచిత సేవలు అందిస్తుందని తెలిపారు. విశ్వవిద్యాలయాలకు దరఖాస్తు ప్రక్రియలో సహాయం, వీసా మార్గదర్శకం, విదేశీ విద్యకు వెళ్లే ముందు అవసరమైన సూచనలు ఇస్తున్నామని చెప్పారు.



అన్నదానం

ప్రజాశక్తి-విజయవాడ: 62వ డివిజన్ ప్రకాష్ నగర్ హరిహర క్షేత్రం కనకదుర్గ అమ్మవారిని ప్రతిష్ఠించిన రోజు సందర్భంగా 62వ డివిజన్ ఇంచార్జ్ పైడి శ్రీను ఆధ్వర్యంలో 250 మందికి అన్నదానం తీర్థ ప్రసాదాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ ఎంఎల్‌ఎ ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు తొట్టెంపూడి ఉదయ శంకర్, బుల్లెద్దుల రవిచంద్ర, రమ, రమణమ్మ, సాయి, కేబుల్ రాజా పాల్గొన్నారు.

పాఠశాలకు విరాళం

ప్రజాశక్తి-తిరువూరు: తిరువూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు భవాని ఆసుపత్రి వైద్యులు సుభాష్, కవిత చౌదరి రూ.10 వేల విరాళాన్ని శుక్రవారం ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు శంకరరావుకు అందజేశారు. సైకిల్ స్టాండు నిర్మాణాన్ని పూర్తిచేయడానికి పాఠశాల ఉపాధ్యాయులు చేసిన విజ్ఞప్తి మేరకు తిరువూరు కె.వి టెక్స్ టైల్ అధినేత నరసింహారావు, పీటీ కొత్తూ రుకు చెందిన అంబటి వెంకటనారాయణ కూడా విరాళాన్ని ఇచ్చారు.

పారిశుధ్యంపై అవగాహన

ప్రజాశక్తి-వీరులపాడు: అల్లూరు ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామాల్లోని పలు వార్డుల్లో వైద్య ఆరోగ్య సిబ్బంది పర్యటించారు. ప్రజలు అనారోగ్యానికి గురికాకుండా పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. గ్రామంలో డ్రైనేజీలో మురికినీరు నిల్వ లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. పారిశుధ్య కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కలిగించారు. రానున్న వేసవికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం జ్యోతి, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

నేడు కాకతీయలో స్పోర్ట్స్ డే

ప్రజాశక్తి-నందిగామ: ఈ నెల 8వ తేదీన కాకతీయ - అపోలో విద్యాసంస్థలలో ఉదయం 9 గంటల నుండి స్పోర్ట్స్ డే కార్యక్రమం నిర్వహించటం జరుగుతుందని చైర్మన్ కాపా రవీంద్రనాథ్ తెలిపారు. విద్యార్థుల గ్రాండ్ పేరెంట్స్‌ను ఆహ్వానించి వారిచే పిల్లలకు ప్రైజ్ డిస్ట్రిబ్యూషన్ చేయించటం జరుగుతుందని, ఉమ్మడి కుటుంబ ఆవశ్యకత, పిల్లలపై పెద్దల పర్యవేక్షణ మొదలు అంశాలపై సభా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

కాలిఫోర్నియా బాదంతో ఆరోగ్యం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: కాలిఫోర్నియా బాదంపప్పులు రుచికరమైనవి మాత్రమే కాకుండా, మొత్తం ఆరోగ్యానికి మద్దతు ఇచ్చే ముఖ్యమైన పోషకాలతో నిండి ఉంటాయని ప్రముఖ వైద్యులు డాక్టర్ గీతిక మిట్టల్ తెలిపారు. నగరంలోని ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె వివరాలను తెలిపారు. ముఖ్యమైన పోషకాలతో సమృద్ధిగా ఉన్న కాలిఫోర్నియా బాదంపప్పులు విటమిన్ ఈ, మెగ్నీషియం, డైటరీ ఫైబర్, ఆరోగ్య కొవ్వులు, ప్రోటీన్ యొక్క సహజ మూలం అన్నారు. ఈ బాదంపప్పులు విస్తృత శ్రేణి ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయని తెలిపారు. రోజువారీ దినచర్యలో బాదంపప్పులను చేర్చుకోవడం వల్ల గుండె ఆరోగ్యాన్ని ప్రోత్సహించడానికి, బరువు నిర్వహణకు, రోగనిరోధక శక్తికి మద్దతు ఇస్తుందని తెలిపారు. 200 కంటే ఎక్కువ శాస్త్రీయ అధ్యయనాలు వాటి వైవిధ్యమైన ఆరోగ్య ప్రయోజనాలకు మద్దతు ఇస్తున్నాయని తెలిపారు. వాలెంటైన్స్ డే నేపథ్యంలో కాలిఫోర్నియా బాదంపప్పులతో ప్రేమ, ఆరోగ్యాన్ని వ్యాప్తి చేయమంటూ ఫిట్‌నెస్, సెలబ్రిటీ ఇన్‌స్ట్రక్టర్ యాస్మిన్ కరాచీవాలా, న్యూట్రిషన్ అండ్ వెల్‌నెస్ కన్సల్టెంట్ షీలా కృష్ణస్వామి తెలిపారు.

ఉత్సాహంగా సిఎంఎ విద్యార్థుల కన్వెన్షన్

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: ది ఇన్స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా విజయవాడ చాప్టర్ ఆధ్వర్యంలో నగరంలోని శేష సాయి వేదికలో స్టేట్ లెవెల్ సిఎంఎ స్టూడెంట్స్ కన్వెన్షన్ మయూఖ -2కె25 నిర్వహించారు. ఈ కన్వెన్షన్ ద్వారా విద్యార్థులు కామర్స్‌లో తమకు ఉన్న పట్టు, ప్రతిభ నిరూపించుకున్నారు. అన్ని ప్రముఖ పాఠశాలలు మరియు కళాశాలల నుండి 2450 కు పైగా విద్యార్థులు పాల్గొన్నారు. క్విజ్ పోటీలో వివి ఎస్ పబ్లిక్ స్కూల్ నుండి మేధ, నీహార్ మరియు ఆరాధ్య కేటగిరీ-1లో మరియు అమలి హై స్కూల్ నుండి వరుణ్, సంజయ్ మరియు షణ్ముఖ్ కేటగిరీ-2 లో ప్రథమ బహుమతి గెలుచుకున్నారు. ఎస్సయ్ రైటింగ్‌లో కేటగిరీ-1 మరియు కేటగిరీ-2 లో 'నిర్మల హైస్కూల్ నుండి దివ్య చరణ్ మరియు శ్రీసాయి శ్రీనివాస స్కూల్ నుండి త్రిపుడా ప్రథమ బహుమతి, సెయింట్ జాన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నుండి ప్రజ్ఞ శ్రీ మరియు శ్రీ విజ్ఞాన విహార్ నుండి వాసవి ద్వితీయ బహుమతి మరియు అమలి హై స్కూల్ నుండి గాయత్రి మరియు వివిపిఎస్ పబ్లిక్ స్కూల్ నుండి రాహిల్ తతీయ బహుమతి గెలుచుకున్నారు. .బాలన్స్ షీట్ ఎనాలిసిస్ పోటీలో గురుకుల్ కాలేజీ నుండి బి. దీపికా మరియు డి.హాసిని ప్రథమ బహుమతి, శివాత్మజ్ మరియు ప్రశాంత్ ద్వితీయ బహుమతి, ఆంధ్ర లొయోల కాలేజీ నుండి మౌనిక దుర్గ మరియు మల్లారెడ్డి తతీయ బహుమతి గెలుచుకున్నారు. స్టాక్ మార్కెటింగ్ పోటీలో ఎస్ ఆర్ జి కాలేజీ నుండి యశశ్రీ, జయలక్ష్మి మరియు నాగలక్ష్మి ప్రథమ బహుమతి, పి బి సిద్ధార్థ కాలేజీ నుండి పావని, సుధాశ్రీ మరియు సుమజ ద్వితీయ బహుమతి, ఎస్ ఆర్ కే కాలేజీ నుండి రాజేష్, యాసిన్ మరియు పాల్ కిరణ్ బాబు తతీయ బహుమతి గెలుచుకున్నారు. డ్రాయింగ్ పోటీలో వి పి ఎస్ పబ్లిక్ స్కూల్ నుండి సాక్షం సుతార్ మరియు గగన శ్రీ ప్రథమ బహుమతి, డాన్స్



పోటీలో శరత్ చంద్ర కాలేజీ బందానికి ప్రథమ బహుమతి దక్కింది. డిబేట్ పోటీలో ధనేకుల కాలేజీ నుండి ప్రవీణ్ మరియు సురేష్ కి ప్రథమ బహుమతి దక్కింది. టీం బిల్డింగ్ పోటీలో ఎస్ ఆర్ కే కాలేజీ నుండి లక్ష్మి అండ్ బందానికి ప్రథమ బహుమతి దక్కింది. ఈ కార్యక్రమంలో ది ఇన్స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్ భూషణ్ నాయక్, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస ప్రసాద్, సుంకర పాపారావు, పి.వినయరంజన్, విజయవాడ చాప్టర్ చైర్మన్ పి సీతారామ స్వామి, సెక్రటరీ సుంకర నాగ పూర్ణిమ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వ్యవసాయ అధికారి గణేష్‌రెడ్డి

రైతులు పేర్లు నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి-పమిడిముక్కల : రైతులందరూ రైతు సేవా కేంద్రాలలో అగ్రి స్టాక్ ఫార్మర్ రిజిస్ట్రీ పోర్టల్‌లో పేర్లు నమోదు చేయించుకొని విశిష్ట గుర్తింపు సంఖ్యను పొందాలని పమిడిముక్కల మండల వ్యవసాయ అధికారి ఎస్ గణేష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మాటాడుతూ పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ తదితర పథకాలు రాయితీలు పొందాలంటే ప్రతి రైతు ఖచ్చితంగా అగ్రి స్టాక్ పోర్టల్‌లో నమోదవ్వాలన్నారు. మినుము పంటలో రైతులు అవసరమైన మేరకు మాత్రమే పురుగు మందులు పిచికారి చేయాలని, విచక్షణ రహితంగా వాడకూడదని అన్నారు. రైతులు పురు గు మందులు కొనప్పుడు బిల్లులు తీసుకోవాలని, లైసెన్సు లు పొందిన షాపులు నుంచి మాత్రమే కొనాలని సూచించారు.



విద్యార్థులు నూరు శాతం ఫలితాలు సాధించాలి

ప్రజాశక్తి-అవనిగడ్డ : మార్చిలో జరగబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో అవనిగడ్డ సబ్ డివిజన్ మచిలీపట్నం డివిజన్ పరిధిలోని సాంఘిక సంక్షేమ శాఖ వసతి గహాలలో విద్య అభ్యసించే పదవ తరగతి బాలబాలికలు నూరు శాతం ఫలితాలు సాధించాలని ఏఎస్‌డబ్ల్యూఓలు బి మోహన్ రావు, ఎస్ రాజశేఖర్ రెడ్డి సూచించారు. శుక్రవారం అవనిగడ్డలోని బాలికల వసతి గహంలో ప్రతిభకు ప్రేరణ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ విద్యార్థులకు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే అన్ని పాఠ్యాంశాలలో మెలుకవలు నేర్పించడం జరిగిందని తెలిపారు.

విద్యార్థులకు ఉపకరణాల పంపిణీ : పదవ తరగతి విద్యార్థుల కోసం ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో జనసేన మండల పార్టీ అధ్యక్షులు గుడివాక శేషుబాబు పాల్గొని విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 ఏ పిచ్చయ్య, డిగ్రీ కళాశాల అధ్యాపకురాలు ఏ వీర కుమారి, దివిసీమ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ టీజే సత్యప్రసాద్ పాల్గొన్నారు.

ఆర్భాట ప్రచారమే

- సంజీవనీ ఆస్పత్రిలో సౌకర్యాలు మృగ్యం
- 101 గ్రామాలకు తక్కువ ధరకే వైద్యమంటూ విరాళాలు సేకరణ
- ఆరు సంవత్సరాలవుతున్నా నేటికీ సౌకర్యాలు కల్పించకపోవడంపై విమర్శలు

ప్రజాశక్తి-చల్లపల్లి : మొవ్వ మండలం కూచిపూడిలోని సంజీవనీ హాస్పిటల్‌లో వైద్య సౌకర్యాల కల్పనలో జరుగుతున్న నిర్లక్ష్యం పై స్థానికంగా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పేద ప్రజలకు సైతం అత్యాధునిక వైద్య సేవలు అందజేస్తామని ఆర్భాటపు ప్రకటనలు గుప్పించి బారీ విరాళాలతో ఆసుపత్రిని ఏర్పాటు చేసి ఆరు సంవత్సరాలు గడుస్తున్నా సేవల కల్పన లో మాత్రం పురోభివద్ధిలేక పోవడం విరాళాలు ఇచ్చిన దాతలు సైతం విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాంత పరిధిలో ని 101గ్రామాలకు తక్కువ ధరకే అత్యాధునిక వైద్య సేవలు అందజేస్తాం అని నిర్వాహకులు కోట్లాది రూపాయల విరాళాలు వసూలు చేసి అత్యాధునిక సేవల నిర్వాహణలో చేతులెత్తేసినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. గ్రామ స్థాయిలోని దాతల విరాళాల మొదలు ప్రవాస బారతీయుల నుండి సైతం ఈ ఆసుపత్రి ఏర్పాటు, వివిధ సేవల పేరులతో కోట్లాది రూపాయల విరాళాలు వసూలు చేసి నప్పటికీ ఆశించిన స్థాయిలో వైద్య సౌకర్యాలు కల్పించకపోవడంపై నిర్వాహకుల తీరుపై విరాళాలు అందించిన దాతలు మండిపడుతున్నారు.తక్కువ ధరకే అన్ని రకాల సేవలు అందించబడుతున్నట్లు ఆర్భాటపు ప్రచారలే తప్ప



నిబంధనలు పాటించని సిబ్బంది,సకాలంలో సేవలు, అందించ లేని వైద్యుల కారణంగాకుఆసుపత్రి కి విచ్చేసిన రోగులు, సహాయకులకు పడిగాపులు తప్పడం లేదు. ఈ ఆసుపత్రి సేవల ఆర్భాటపు ప్రచారం తో సుదూర ప్రాంతాల నుండి విచ్చేస్తున్న రోగులకు కు సరిగ్గా సమాచారం ఇచ్చే సిబ్బంది కరువవ్వడం ఆసుపత్రి నిర్వహణ వైఖరిపై తీవ్ర అసంతప్తి వ్యక్తం అవుతున్నది. ఈ ఆసుపత్రి నిర్వహణ పై ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణ లోపం పూర్తి స్థాయిలో వ్యక్తం కావడంతో నిబంధనల ననుసరించి పేషెంట్స్ కు అందజేయాల్సిన ఎక్సరే ఫిల్మ్ లు, వివిధ రిపోర్ట్‌లకు సైతం అదనపు నగదు వసూలు చేయడం, కనీసం పేషెంట్స్ కు ఉన్న హక్కులను అమలు చేయకపోవడం వంటి సంఘటనలు ఈ హాస్పిటల్ నిర్లక్ష్యపు వైఖరికి అద్దం పడుతున్నవి.

ఆటల పోటీల్లో పలు పాఠశాలల విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-నాగాయలంక : 84వ గ్రిగ్ మెమోరియల్ బాలుర సెంటర్ జోన్ పోటీలు ఈనెల నాలుగో తారీఖు నుండి ఆరో తారీకు వరకు జిల్లా పరిషత్ హై స్కూల్ గోగినేని పాలెంలో జరిగాయి. ఈ పోటీల్లో నాగాయలంకకు చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి రేవు హరీష్ 200 మీటర్ల రన్నింగ్ పోటీలలో ఫస్ట్ ప్లేస్, 400 మీటర్ల రన్నింగ్ పోటీలలో ఫస్ట్ ప్లేస్ సాధించాడని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి వి ఎన్ వి ప్రసాద్ రావు తెలిపారు. అద్భుతమైన ప్రతిభ కనబరిచిన రేవు హరీష్‌ని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ గాజుల లక్ష్మీ ప్రసాద్, కోసూరు పూర్ణచంద్రరావు, ఎస్ఎంసి చైర్మన్ ఒక్కపట్ల లీలా మారుతి తదితరులు అభినందించారు. **ప్రజాశక్తి-కోడూరు** : మండలంలోని గోగినేనిపాలెంలో జరిగిన కృష్ణాజిల్లా సెకండరీ పాఠశాలల 84వ గ్రిగ్ మెమోరియల్ బాలుర సెంట్రల్ జోన్ క్రీడల పోటీలలో కోడూరు, స్వతంత్ర్యపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు నాలుగు వందల మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానాలు సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆలా వెంకటరమణ అన్నారు. రెండు విభాగాల్లో కష్ణాజిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన క్రీడాకారులను, వారికి శిక్షణ ఇచ్చిన ఫిజికల్ డైరెక్టర్ మాదివాడ శ్రీనివాస్ పెరుమాళ్ళుకు పాఠశాల విద్యా కుటుంబం, విద్యాశాఖ అధికారులు అభినందనలు తెలిపారు.

షటిల్ బాడ్మింటన్‌లో రవితేజ విద్యార్థుల ప్రతిభ

84 వ గ్రిగ్ మెమోరియల్ ఆటల పోటీలలో భాగంగా కోడూరులోని రవితేజ పాఠశాల విద్యార్థులు అవనిగడ్డ నియోజకవర్గం తరుపున ఆడి కష్ణాజిల్లాలో షటిల్ బాడ్మింటన్‌లో ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నారనిపాఠశాల ప్రిన్సిపాల్ కొరివి అనిల్ కుమార్ తెలిపారు. ఘంటశాల మండలం గోగినేనివారిపాలెం స్కూల్ వేదికగా గ్రామీణ వికాస సమితి అధ్యక్షులు మండలి రాజాబాబు చేతుల మీదుగా రవితేజ స్కూలు విద్యార్థులు కొరివి కతి కార్తీక్, ఉద్దండి అభిరామ్‌లు బహుమతులు స్వీకరించారని తెలిపారు. విద్యార్థులకు శిక్షణనిచ్చిన అనిల్ కుమార్ ను, గెలుపొందిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ వల్లభనేని వరప్రసాద్, ఉపాధ్యాయులు అభినందించారు. **ప్రజాశక్తి-గన్నవరం** : ఈ నెల 4 వ తేదీ నుండి 6 వ తేదీ వరకు గోగినేనిపాలెం ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో జరిగిన కృష్ణా జిల్లా సెకండరీ పాఠశాలల సెంట్రల్ జోన్ క్రీడలలో సత్తా చాటిన గన్నవరం ఉన్నత పాఠశాల విద్యార్థులను శుక్రవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో అభినందించారు. కాగా గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల సీనియర్ ఖో ఖోబాలుర జట్టు ద్వితీయ స్థానం, జూనియర్ కబడ్డీ బాలుర జట్టు ద్వితీయ స్థానం సాధించి కప్ కైవసం చేసుకుని వ్యక్తిగత పతకాలను అందుకున్నారు. అలాగే పాఠశాల 9 వ తరగతి విద్యార్థి ఆర్. తేజేష్ 800 మీటర్లు పరుగు పందెం లో బంగారు పతకం, 3కిలోమీటర్ల పరుగు పందెం లో కాంశ్య పతకం కైవసం చేసుకున్నాడు. ఈ సందర్భంగ ఆంధ్ర ఖో ఖో సంఘం మాజీ కార్యదర్శి టి యస్. ఆర్. కే ప్రసాద్ విజేతలకు ట్రోఫీ లను పతకాలను అందించారు. సాంఘిక సంక్షేమ వసతి గహము విద్యార్థులను క్రీడలలో ప్రోత్సాహస్తున్న జిల్లా అధికారి యస్. కే షాహిద్ బాబు, వార్డెన్ ప్రకాష్ లను అయన అభినందించారు. పాఠశాల వ్యాయామ విద్య సహాయకులు ధనియాల నాగరాజు, షేక్ మీరా సాహెబ్ లను ప్రశంసించారు.

నోబుల్ కళాశాలలో ఛారిటీ దినోత్సవం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : మచిలీపట్నంలోని స్థానిక నోబుల్ కళాశాలలో నోబుల్ విద్యాసంస్థల వ్యవస్థాపకులు రేవ.రాబర్ట్ టర్లింగ్టన్ నోబుల్ జయంతిని పురష్కరించుకొని శుక్రవారం నోబుల్ ఛారిటీ నిర్వహించారు. నోబుల్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ జె ఎర్నెస్ట్



ఆద్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకురాళ్ళు స్వయంగా తిను బండారాలు తీయారు చేసి విక్రయించారు. ఇలా విక్రయించగా వచ్చిన డబ్బును ప్రతిభ కలిగిన విద్యార్థులకు ఉపకార వేతనంగా అందజేస్తామని ప్రిన్సిపాల్ ఎస్ జె ఎర్నెస్ట్ తెలిపారు.ఈ కార్యక్రమాన్ని 19 వ డివిజన్ కార్పొరేటర్ దేవరపల్లి అనిత ముఖ్యఅతిథిగా విచ్చేసి కేక్ కట్ చేసి ప్రారంభించారు. పేద విద్యార్దులను గుర్తించి ఆర్థిక సహాయం చేయడం ముదావహం అన్నారు. ఛారిటీ అనే లక్షణాన్ని విద్యార్థులలో యవ్వన దశలోనే అలవాటు చేయటం చాల మంచి సాంప్రదాయం అని ఉద్బోధించారు. విశిష్ట అతిథులుగా 13 వ డివిజన్ ఇంచార్జి లొగ్గిశెట్టి వెంకట స్వామి,12 వ డివిజన్ ఇంచార్జి బొమ్మిడి శ్రీరాములు,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గాడెల్లి డేవిడ్ సామ్యూల్ పాల్గొన్నారు. అనంతరం తెలుగు వంట కాలు, ఆటలు, పాటలు, నత్యాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకురాళ్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

సర్పంచ్‌కు పరామర్శ

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఇటీవల అనారోగ్యానికి గురై హాస్పిటల్ లో చికిత్స పొంది అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న దక్షిణ చిరువోలు లంక సర్పంచ్ సనక సుబ్రహ్మణ్యాన్ని మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు పరామర్శించారు. శుక్రవారం రమేష్ బాబు సర్పంచ్ ఇంటికి వెళ్లి ఆయన పరామర్శించి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనా రాయణ, పార్టీ నాయకులు గరికిపాటి వెంకటకృష్ణ పాల్గొన్నారు



సర్పంచ్‌ను పరామర్శిస్తున్న ఎంఎల్ఏ

15న ప్రయాగరాజ్‌కు బస్సు సర్వీసు

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ ఆర్టీసీ డిపో నుండి ఈ నెల 15వ తేదీన కుంభమేళా జరిగే ప్రయోగరాజ్ కు నాన్ ఏసి స్లీపర్ బస్సులను నడుపుతున్నట్లు డిపో మేనేజర్ కే హనుమంతరావు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 15వ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు బస్ సర్వీసు బయలు దేరుతుందని, ఎనిమిది రోజులపాటు జరిగే ఈ యాత్రలో మార్గమధ్యంలో ఉన్న అరసవెల్లి(కోణార్క), పూరి భువనేశ్వర్ గయా బుద్ధగయ వారణాసి ప్రయోగరాజ్ (కుంభమేళా స్నానం) అయోధ్య నైమిశారణ్యం మొదలైన ప్రసిద్ధ దేవాలయాలను సందర్శించుకునే విధంగా ఈ స్పెషల్ బస్సులను ఏర్పాటు చేశామన్నారు. ఈ స్పెషల్ బస్సులకు రిజర్వేషన్ సదుపాయం ఉంటుందని, ఇతర వివరాల కోసం 9959 225 466, 916300735396. నెంబర్లను సంప్రదించాలన్నారు.

11న కుంభమేళాకు ఆర్‌టిసి బస్సు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మహా కుంభమేళాకు ఆర్టీసీ గుడివాడ డిపో నుండి ప్రత్యేక నాన్ ఏసి, స్లీపర్ బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు గుడివాడ డిపో మేనేజర్ గుదె రాజేష్ శుక్రవారం తెలిపారు. ఫిబ్రవరి 11న 2 గంటల కు బయలుదేరే మహా కుంభమేళ ప్రత్యేక బస్సు 7 రోజులపాటు



పవిత్ర పుణ్యక్షేత్ర ములను దర్శించుకుంటూ 18వ తేదీన గుడివాడ చేరుకుంటుందని తెలిపారు. వివరాలకు ఎఎంటి సెల్ నెంబర్లు 7382903299, కోఆర్డినేటర్ బెజవాడ సురేష్ ఫోన్ నెంబర్ 9494 7593 18 లను సంప్రదించి బుక్ చేసుకోవాలని కోరారు.

సత్యదేవుని బ్రహ్మోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : రెండో అన్నవరంగా ప్రసిద్ధి గాంచిన గుడ్లవల్లేరు శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామివారి బ్రహ్మోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. స్వామివారిని వేద పండితులు వేద మంత్రోచ్చరణ నడుమ పెండ్లి కుమారుడిని చేశారు. వివిధ రకాల పుష్పాలంకరణతో దర్శన మిచ్చారు. తొలుత స్వామివారికి వేద పండితులు విశేషాభిషేకాలను నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. ఆలయ ప్రాంగణంలో హెూమాల్ని వేద పండితులు చేపట్టారు. భక్తులు విచ్చేసి స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాన్ని స్వీకరించారు.

శ్రీ జ్ఞానసాయి మందిర 18వ వార్షికోత్సవాలు

మండలంలోని అంగలూరు శ్రీ జ్ఞానసాయి మందిర, తాజుద్దీన్ కుటీర్ 18వ వార్షికోత్సవ వేడుకల్ని శుక్రవారం ఆలయ ప్రధాన నిర్వాహకుడు యలమంచిలి నాగమోహన్, లక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నిర్వాహకులు దుగ్గిరాల శేషుబాబు, దుగ్గిరాల ఆంజనేయప్రసాద్, నాగవల్లీ, తిపిర్నేని రాజా తదితరులు పాల్గొన్నారు.

వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణ మహోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి-చల్లపల్లి : కాలజ్ఞాన ప్రదాత శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి దేవాలయ 47వ వార్షిక కళ్యాణ మహెూత్సవాలు వైభవంగా ప్రారంభించారు. చల్లపల్లిలోని తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో వార్షిక కళ్యాణ మహెూత్సవాలు పురస్కరించుకొని శుక్రవారం మండల విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ ధ్వజ ప్రతిష్ట, కలశ ప్రతిష్ట, అఖండ జ్యోతి నిర్వహించారు. వేద పండితులు కొండిపర్తి లీలా జయకష్ణమాచార్యులు తమ బందంతో కలిసి పూసపాటి సాయి కమల్ దంపతులు, కవులూరి పేరయ్యచారి దంపతులు,పట్నాల నాగమల్లేశ్వరరావు దంపతులు, శామీరుపేట నాగ వెంకట జయకాంత్ దంపతులచే శ్రీస్వామి వారి కల్యాణం నిర్వహించారు. అనంతరం కమిటీ ఆధ్వర్యంలో వేలాది మంది భక్తులకు అన్న సమారాధన నిర్వహించారు. మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు శామీరుపేట సాయిబాబు, నడకుదురు లీలాబ్రహ్మేంద్ర, కోశాధికారి కేశనకుర్తి శరత్ బాబు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

నవ్వు ఆరోగ్యానికి దివ్య ఔషధం

- రాష్ట్ర సృజనాత్మకత, సంస్కృతి కమిషన్ చైర్‌పర్సన్ తేజస్వి
- సుమధుర కళానికేతన్ హాస్యనాటిక పోటీలు ప్రారంభం


మిత్రోకు పురస్కారం అందజేస్తున్న నిర్వాహకులు



ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: నిత్యం ఎదుర్కొనే ఒత్తిళ్లను అదిగమించి హాయిగా నవ్వుకోవడానికి ప్రయత్నించాలని, మనిషి ఆరోగ్యానికి నవ్వే దివ్య ఔషధం అని రాష్ట్ర సజనాత్మకత, సంస్కృతి కమిషన్ చైర్‌పర్సన్ పొడపాటి తేజస్వి అన్నారు. శుక్రవారం సుమధుర కళానికేతన్ 27వ తెలుగు హాస్య నాటికల పోటీలు, 51వ వార్షికోత్సవం సిద్ధార్థ కళా పీఠం సౌజన్యంతో మొగల్‌రాజ్‌పురంలోని పి బి సిద్ధార్థ కళాశాల ఆడిటోరియంలో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా తేజస్వి మాట్లాడుతూ ప్రసంగిస్తూ ఎదుటి వారిని ఏడిపించడం సులభమే, కాని నవ్వించడం కష్టం అన్నారు. కళాకారులు తమ హాస్యనటనతో మనల్ని ఆనందింపజేయడం అభినందనీయం అన్నారు. ఆధునిక సాంకేతికతను ఉపయోగించుకుని నాటకరంగ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. సుమధుర గౌరవాధ్యక్షులు డాక్టర్ యంసి దాస్ స్వాగతం పలుకుతూ నేటి సినిమాల్లో వస్తున్న వెకిలి, బూతు హాస్యాన్ని నిరసించాలని, కుటుంబ సమేతంగా చూడదగ్గ హాస్యనాటికలను ప్రోత్సహించాలని అన్నారు. సభకు అధ్యక్షత వహించిన సామంతపూడి నరసరాజు మాట్లాడుతూ తాము అత్యంత వ్యయప్రయాసలతో పోటీలను నిర్వహించేది ప్రజల ఆనందం కోసమేనన్నారు. పరిషత్ చైర్మన్ డాక్టర్ ఎన్ మురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శి పసుమర్తి విజయ భాస్కర శర్మ మాట్లాడుతూ పేద కళాకారులకు చేయూతను అందిస్తున్నట్లు తెలిపారు. సిద్ధార్థ కళా పీఠం అధ్యక్షులు పి లక్ష్మణరావు ప్రసంగిస్తూ యువతను ఈ కళల పట్ల ఆకర్షితులను చేయాలన్నారు. సభలో కళావిపంచి హైదరాబాదు అధ్యక్షులు బొప్పన నరశింహారావు, బాలోత్సవ్ ప్రధాన కార్యదర్శి రామిశెట్టి కొండలరావు, గాంధీ కొ ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ వేమూరి వెంకటరావు ప్రసంగించారు. ప్రముఖ రంగస్థల సినీనటులు, రచయిత ఎస్‌కె మిశ్రోకు జి.రాధాకృష్ణ మూర్తి(జిఆర్కె) స్మారక పురస్కారం అందించి ఘనంగా సత్కరించారు.

అనంతరం హాస్య నాటిక పోటీలలో తొలి ప్రదర్శనగా కళాంజలి హైదరాబాదు వారిచే 'వీడేం మగాడండి బాబూ' నాటిక ప్రదర్శనతో ప్రేక్షకులను నవ్వించారు. చదువు, ఉద్యోగం రాకపోయినా, ఆటల్లో ఓడినా, సకాలంలో పెళ్లి కాకపోయినా 'వీడేం మగాడండి బాబూ' అంటారు. మగాడి అవస్థలను చక్కటి హాస్యంతో ప్రదర్శించారు. దీనిలో శోభారాణి, సురేంద్ర, కొల్లా రాధాకృష్ణ, తిరుమల, దర్శకుడు జిఎస్ చలపతి నటించగా పిటి మాధవ్ రచన చేశారు. తదుపరి సహృదయ, ద్రోణాదుల వారు 'వర్క్ ఫ్రం హోమ్' నాటిక అద్దేపల్లి భరత్ కుమార్ రచనను, కె మహేంద్ర దర్శకత్వంలో ప్రదర్శించారు. ఇందులో దర్శకుడు డి మహేంద్ర, కొత్త శివరాం ప్రసాద్, ఆళ్ళ హరిబాబు, షేక్ షఫీ ఉజ్మా, వి నాగేశ్వరరావు, లహరి పాల్గొన్నారు. కాఫీ కలపడం కూడా రాని భార్యతో కొత్త కాపురం పెట్టి, అన్ని సపర్యలూ చేస్తుంటాడు. సాఫ్ట్ వేర్ ఉద్యోగి సుధీర్. వర్క్ ఫ్రం హోమ్ పర్మిషన్ తీసుకుని ఇంటి పని, ఆఫీస్ పనితో సతమతమయ్యే ఇబ్బందులను నవ్వుల నజరానాగా అందించారు. తొలుత 'సింగారమణి' సిహెచ్ అజయ్ కుమార్ శిష్య బృందం స్వాగత నృత్యాలతో అలరించారు. సుమధుర సంయుక్త కార్యదర్శి డాక్టర్ డి కైలాసరావు చక్కటి వ్యాఖ్యానం అందించగా, కోశాధికారి డివి శివరాం, కార్యనిర్వాహక కార్యదర్శి పిఎస్ఎన్ మూర్తి, బి.ఆంజనేయరాజు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

ఆటోనగర్ ఏర్పాటు చేయాలని వినతి

ప్రజాశక్తి-నందిగామ: నందిగామలో ఆటోనగర్ ఏర్పాటు చేయాలని కోరుతూ నందిగామ భారత్ మోటార్ మెకానికల్ అండ్ ఇంజనీరింగ్ వర్కర్స్ అసోసియేషన్ యూనియన్ నాయకులు శుక్రవారం మంత్రి నారా లోకేష్‌ను కలిశారు. అనంతరం సచివాలయంలో అర్జీ అందజేశారు. ఈ కార్యక్రమంలో నందిగామ భారత్ మోటార్ మెకానికల్ అండ్ ఇంజనీరింగ్ వర్కర్స్ అసోసియేషన్ యూనియన్ ప్రెసిడెంట్ నీలం వెంకటయ్య, వైస్ ప్రెసిడెంట్ షేక్ ఖాజా, కోశాధికారిగా చార్లీ , గౌరవ సలహాదారులు పి శ్రీనివాస్, సిఐటియు నాయకులు కర్రి వెంకటేశ్వరరావు కలిశారు.

ఆలయ ఆస్తుల పరిరక్షణకు కృషి : వాసిరెడ్డి

ప్రజాశక్తి-నందిగామ: నందిగామలోని రామలింగేశ్వర స్వామి దేవస్థానం ఆస్తులు చాలా వరకు అన్యాక్రాంతమయ్యాయని, వాటిని వెలికితీసి దేవాలయ ఆస్తుల పరిరక్షణ కోసం కృషి చేస్తున్నానని దేవస్థానం వంశపారంపర్య ధర్మకర్త, చైర్మన్ వాసిరెడ్డి మురళి రాఘవ కుమార్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేవస్థానం ఆస్తులు, భూములు చాలావరకు ఆక్రమణదారులు ఆక్రమించుకొని పక్కా భవనాలు, షాపులు నిర్మాణం చేశారని, కొన్ని స్థలాలు చేతులు మారాయని వాటన్నిటిని సర్వే నెంబర్లతో సహా రెవెన్యూ వారి సహకారంతో ఖాళీ చేయిస్తానన్నారు. అలాగే సర్వేనెంబర్ 822లో 5.48 ఎకరాల దేవస్థానం భూముల్లో అక్రమంగా పక్కా భవనాలు నిర్మించేశారని, ఆ పక్కన స్థలాలు కూడా ఆక్రమణకు గురవుతున్న దృష్ట్యా వాటిని దేవస్థానం పరిరక్షిస్తుందన్నారు. చందాపురం రోడ్డులో కూడా చాలా మంది ఆక్రమణదారులు ఆక్రమించాలని చూస్తున్నారని అవి అన్యాకాంతం కాకుండా దేవస్థానంకు చెందేలా చూస్తున్నామన్నారు.


ఆక్రమణల తొలగింపు దృశ్యం

గెలాక్సీ ఎస్-25 అమ్మకాలు ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: సామ్‌సంగ్ గెలాక్సీ ఎస్ 25 సిరీస్‌కు రికార్డు స్పందనను పొందిందని, శామ్సంగ్ రీజినల్ ఇంచార్జి కె.ప్రతాప్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటివరకు 4.30 లక్షల కంటే ఎక్కువ ప్రీ-ఆర్డర్‌లు వచ్చాయని తెలిపాటు.. గెలాక్సీ ఎస్ 24 సిరీస్‌తో పోలిస్తే గెలాక్సీ ఎస్ 25 సిరీస్ కోసం ప్రీ-ఆర్డర్‌లు 20 శాతం ఎక్కువగా వచ్చాయి అని తెలిపారు. ఫిబ్రవరి 7 నుండి, గెలాక్సీ ఎస్ 25 సిరీస్ రిటైల్ స్టోర్‌లలో, సామ్‌సంగ్ డాట్ కాం, అలాగే ఇతర ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లలో అందుబాటులో ఉంటుందన్నారు. అల్ట్రా టైటానియం సిల్వర్‌బ్లూ, టైటానియం బ్లాక్, టైటానియం వైట్‌సిల్వర్, టైటానియం గ్రే రంగుల్లో లభిస్తుందని తెలిపారు.

నాగేశ్వరరావు స్ఫూర్తితో ప్రజా పోరాటాలు : సిపిఎం


నాగేశ్వరరావుకు నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-వత్సవాయి: వ్యవసాయ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో దారెల్లి నాగేశ్వరరావు కీలకపాత్ర పోషించారని, ఆయన స్ఫూర్తితో ప్రజా పోరాటాలు ఉధృతం చేస్తామని సిపిఎం మండల కమిటీ సభ్యులు తమ్మినేని రమేష్ అన్నారు. దారెల్లి నాగేశ్వరరావు 37వ వర్ధంతి కంచర్ల నాగరాజు అధ్యక్షతన పోలంపల్లి గ్రామంలో జరిగింది. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ పోలంపల్లి గ్రామంలో రైతు సమస్యలపై నిత్యం పోరాడిన వ్యక్తి నాగేశ్వరరావు అన్నారు. కూలి సమస్యలపై నిత్యం పోరాడారన్నారు. ఆయన పార్టీకి ఎనలేని కృషి చేశారని అన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని అన్నారు. పార్టీలో చురుగ్గా పాల్గొంటున్నారని, పార్టీ అభివృద్ధికి తోడ్పడుతున్నారని దుష్టశక్తులు ఓర్వలేక ఆయనపై దాడులు చేసి హత్యకు పాల్పడ్డారని తెలిపారు. నాగేశ్వరరావు ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బి.రాము, కమిటీ సభ్యులు కే.కొండయ్య, కే.చిన్న, కూరపాటి వెంకటి, నాయకులు తమ్మినేని రాంబాబు, కంచర్ల నాగరాజు, మల్లికార్జునరావు, యాదగిరి రామచంద్రరావు, నరసింహారావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

బాలలతో పని చేయించొద్దు

ప్రజాశక్తి-తిరువూరు: బడి ఈడు పిల్లలతో చాకిరి చేయించటం చట్ట విరుద్ధమని తిరువూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి కె.మోతీలాల్ అన్నారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన దినోత్సవం సందర్భంగా కె.మోతీలాల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వాకదాని లక్ష్మీనారాయణ తో కలిసి మండలంలోని ఆంజనేయపురంలోని గోగినేని వెంకయ్య ఇటుకల బట్టిని శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా చిన్న పిల్లలతో పనులు చేయిస్తే యజమానులు, తల్లిదండ్రులు కూడా శిక్షార్హులవుతారని తెలిపారు. చిన్న పిల్ల లను పనిలోకి తీసుకురాకుండా బడికి పంపించాలని తల్లిదండ్రులకు సూచించారు. కార్మికులు యోగక్షేమాలను, వారి కల్పిస్తున్న సౌకర్యాలు యజమానిని అడిగి తెలుసుకున్నారు.



విద్యుత్ వాహనాల వినియోగం పెరగాలి



ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

ఇప్పటికే దేశంలోని పలు రాష్ట్రాలు, ప్రధాన నగరాలు కాలుష్య కోరల్లో చిక్కుకున్న నేపథ్యంలో పర్యావరణానికి హాని కలిగించని విద్యుత్తు వాహనాల వినియోగం రాష్ట్రంలో బాగా పెరగాల్సి ఉందని జయలక్ష్మీ ఆటో ఎంటర్‌ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమ్ సాయి పోలవరపు అన్నారు. పోరంకిలోని మురళి రిసార్ట్స్‌లో శుక్రవారం ఎంజి మోటార్స్ ఎలక్ట్రానిక్ వాహనాల అందజేత కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విజయవాడ, రాజమండ్రి, గుంటూరు ప్రాంతాలకు సంబంధించి 100 ఎలక్ట్రానిక్ వాహనాలను కొనుగోలుదారులకు అందజేశారు. అనంతరం గౌతమ్ సాయి మాట్లాడుతూ, ఎం.జీ. విండ్సర్ ఈవి, ఎం.జి. జెడ్ ఎక్స్, ఎం.జీ. కామెట్ ఈ వి. వాహనాలను వినియోగదారులకు అందజేసినట్లు తెలిపారు. ఎలక్ట్రానిక్ వాహనాలను వినియోగించాలని ప్రభుత్వ పిలుపు మేరకు ఎం.జీ. మోటార్స్ ఎలక్ట్రానిక్ వాహనాలను ఎప్పటికపుడు నూతనగా అందిస్తున్నామని చెప్పారు. ఎం.జీ. మోటార్స్ విజయవాడ షోరూం జయలక్ష్మి ఆటో ఎంటర్ ప్రైజెస్ ద్వారా డిస్ట్రిబ్యూషన్ చేస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎం.జీ. మోటార్స్ సౌత్ జోన్ సేల్స్ రీజినల్ మేనేజర్ ఎం.కిరణ్, సర్వీస్ ఏజీఎం షిఫాలీ, జయలక్ష్మి ఆటో ఎంటర్ ప్రైజెస్ విజయవాడ జనరల్ మేనేజర్ శబరి రామ్, సర్వీస్ జనరల్ మేనేజర్ రమేష్ పలువురు నగర ప్రముఖులు, పాల్గొన్నారు.